# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

సోమవారం, అక్టోబర్ 28, 2024 | సంపుటి - 20 | సంచిక 32 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.





## కేటీఆర్ నివాసం దగ్గర ఉద్రిక్తత..

### బీఆర్ఎస్ నేతల అరెస్టు



హైదరాబాద్ : ఓరియన్ విల్లాస్ దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్దకు ఆదివారం మధ్యాహ్నం భారీగా చేరుకున్న పోలీసులు బలవంతంగా లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. 2లో

# డిజిటల్ అరెస్టులపై అవగాహన అవసరం

## 'మన్ కీ బాత్'లో ప్రధానమంత్రి మోదీ



న్యూఢిల్లీ :

డిజిటల్ అరెస్టుల పేరుతో అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఏ దర్యాప్తు సంస్థ కూడా ఫోన్ ద్వారా కానీ వీడియో కాల్ ద్వారా కానీ విచారణ చేపట్టదని స్పష్టం చేశారు. దీన్ని గమనించి పోలీసులు, ఏజెన్సీల పేరుతో సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్న మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి ఆదివారంనాడు ప్రసంగించారు. ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. "డిజిటల్ అరెస్టు మోసాల కింద కాలర్లు తమను తాము పోలీసులుగా, సీబీఐ, ఆర్‌బీఐ, నార్కోటిక్స్ అధికారులుగా పరిచయం చేసుకుంటారు. చాలా నమ్మకంగా మాట్లాడతారు. ఈ విషయాన్ని 'మన్ కీ బాత్'లో మాట్లాడమని ప్రజలు నన్ను కోరారు. దీనిపై మీరు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉంది. మొదటి స్టెప్ మీ వ్యక్తిగత సమాచారం. కాలర్లు మొదట మీ సమాచారాన్ని రాబడతారు. భయం కలిగించడం రెండో స్టెప్. ఆలోచించే వ్యవధి కూడా ఇవ్వనంతగా భయపెడతారు. ఫలానా సమయం లోగా అంటూ ఒత్తిడి చేయడం మూడో స్టెప్. డిజిటల్ అరెస్టు బాధితుల్లో అన్ని వర్గాల వారు, అన్ని వయసుల వారు ఉన్నారు. కష్టపడి సంపాదించుకున్న లక్షలాది రూపాయలు పోగొట్టుకున్న వాళ్లు కూడా చాలా మందే ఉన్నారు. మీకు గనుక ఇలాంటి కాల్ ఏదైనా వస్తే అస్సలు భయపడవద్దు. ఏ దర్యాప్తు సంస్థ కానీ ఇలాటి ఫోన్, వీడియో కాల్స్ చేయదు" అని మోదీ తెలిపారు. డిజిటల్ సెక్యూరిటీ కోసం 3 జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాని తెలిపారు. 2లో



## రూ. 24,269 కోట్లతో మెట్రో రెండో దశకు ప్రభుత్వ శ్రీకారం

హైదరాబాద్: మెట్రో రైల్ రెండవ దశ ప్రాజెక్టుకు లైన్ క్లియర్ అయింది. మెట్రోను ఇతర మార్గాలకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన డీపీఆర్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 24,269 కోట్ల అంచనాలతో మెట్రో రెండో దశకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదం రాగానే మెట్రో రెండో దశ పనులు మొదలు పెడుతుంది. రాబోయే నాలుగు ఏళ్లలో పూర్తి చేయాలని టార్గెట్‌గా ప్రభుత్వం పెట్టుకుంది. మెట్రో రైల్ హైదరాబాద్ మొదటి దశలో మూడు కారిడార్లలో 69 కిలోమీటర్లలో సేవలందిస్తోంది. మొదటి దశ ప్రాజెక్టు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య విధానంతో రూ. 22,000 కోట్లతో పూర్తి. అయింది. ప్రస్తుతం మెట్రోలో రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 2లో

### రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే

## మూసీ పునరుజ్జీవం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్: స్థిరాస్తి వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవుకాని, మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే డబ్బులు ఉన్నాయని చెప్పారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటున్నదని విమర్శించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, లూటిఫికేషన్‌కే వ్యతిరేకమని చెప్పారు. 2లో

## మూసీకి పునరుజ్జీవం కల్పిద్దాం..

### సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ సదర్ సమ్మేళనం జరిగింది. సదర్ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మిగతా 2లో

## మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలువనుంది

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం :

మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలువ నుందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం సమీకృత కలెక్టర్ కార్యాల యంలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్, కలెక్టరేట్ సిబ్బంది భోజనశాల, లేడీస్ లాంజ్ , స్త్రీ టీ క్యాంటీన్‌లను ఆదివారం భట్టి విక్రమార్క ప్రారం భించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దు తుందని తెలిపారు. ఈ ఏడాది మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ. 25 వేల కోట్లు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. వచ్చే ఐదేళ్లలో మహిళలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు వడ్డీ లేకుండా ఇస్తామని వివరించారు. మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడంతో పాటు వారు వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన సంపూర్ణ సహకారం, ప్రోత్సా హకం ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఆర్టీసీలో డ్వాక్రా సంఘాల మహిళలను భాగ స్వామ్యం చేయడానికి ఆలోచన చేస్తున్నామన్నారు. త్వరలో బస్సు యజమానులుగా స్వయం సహాయక సంఘాల్లోని మహిళా సభ్యులు 2లో

## కేటీఆర్‌ను ఎదుర్కోలేక..

### కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోంది..

### హరీశ్‌రావు ధ్వజం



హైదరాబాద్ : రాజ్ పాకాల సొంతిళ్లు కట్టుకుని గృహ ప్రవేశం చేసుకుంటే.. రేవ్ పార్టీ అంటూ బద్నాం చేయడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రత్యర్థులను ఎదురించలేని వాళ్లే ఇలా తరచూ కుటుంబాలను లక్ష్యంగా ఎంచుకుంటారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. 2లో

# దేశాభివృద్ధిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ది కీలక పాత్ర

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని వీలైనంత ఎక్కువగా వినియోగించాలని సూచించారు. దేశాభివృద్ధిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ది కీలక పాత్ర అని వివరించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో వినియోగదారులకు మరిన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. సికింద్రాబాద్, సిక్ విలేజ్, గాయత్రీ గార్డెన్ డిస్ట్రిబ్యూటర్స్ 2024- సమ్మిట్ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కరోనా సమయంలో దీటుగా సేవలు... సిలిండర్ బుక్ చేసుకోవడం, డెలివరీని ట్రాకింగ్ చేయడం, బిల్ పేమెంట్ చేయడం వంటి వాటిలో ఇప్పటికే సాంకేతికత వచ్చిందని గుర్తుచేశారు. ఎనర్జీ సెక్టార్‌లో సుస్థిరత కోసం ప్రభుత్వాలు లాంగ్-టర్మ్ కమిట్‌మెంట్ పూర్తి చేయడంలో సహకారం చాలా అవసరమని తెలిపారు. కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ దీటుగా ప్రజలకు ఇంటివద్దకే సిలిండర్లు అందించి సేవలు అందించారని తెలిపారు. వినియోగదారులకు భద్రతతో కూడిన సేవలు అందిస్తునందుకు అభినందించారు. వచ్చే 25సంవత్సరాల్లో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టాలనే 2లో

# డిజిటల్ అరెస్టులపై అవగాహన అవసరం

"ఆగండి, ఆలోచించండి, చర్య తీసుకోండి" అనేవి మూడు స్టెప్స్ అని చెప్పారు. వీలుంటే స్క్రీన్ షాట్ తీసుకోండి, కాలర్ మాటలు రికార్డు చేయండి. ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఫోన్లలో బెదిరించడం కానీ, డబ్బులు డిమాండ్ చేయడం కానీ ఉండదు.. అని ప్రధాని తెలిపారు. డిజటల్ అరెస్టుల పేరుతో ఎవరైనా భయపెడితే నేషనల్ సైబర్ హెల్ప్ లైన్ 1930కి ఫోన్ చేయాలని, సైబర్ క్రైమ్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. డిజిటల్ అరెస్టు అనేది చట్టంలో లేదని, ఇదొక మోసమని, నేరస్తులు చేసే పని అని ప్రధాని వివరించారు. ఇలాంటి మోసాలను అరికట్టేందుకు అన్ని దర్యాప్తు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు. దర్యాప్తు సంస్థలు వేలాది వీడియో కాలింగ్ ఐడీలను, లక్షల్లో సిమ్ కార్డులు, మొబైల్ ఫోన్లు, బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేసినట్టు చెప్పారు. దర్యాప్తు సంస్థలు వాటి పని అవి చేసినప్పటికీ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి డిజిటల్ అరెస్టు పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మోదీ వివరించారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం

హైదరాబాద్ నాచారంలో ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంలో తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నదని చెప్పారు. పదేండ్లపాటు ప్రణాళికబద్ధంగా ఒక్కో రంగాన్ని సరిదిద్దుకుంటూ వచ్చామన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చే తొలి రాష్ట్రంగా తెలంగాణను మార్చామని తెలిపారు. 'హైదరాబాద్‌లో తాగునీరు, కరెంటు కష్టాలు లేకుండా చేశామన్నారు. వర్షాలతో వరదలు పోటెత్తకుండా చర్యలు తీసుకున్నాం. కోట్ల రూపాయలతో సిటీలోని నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీని అభివృద్ధి చేశాం. మూసీ నీరు శుద్ధి కోసం ఎస్టీపీలు ఏర్పాటు చేశాం. ప్రతిరోజు దాదాపు 20 కోట్ల లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసేలా చర్యలు తీసుకున్నాం. వందశాతం మూసీ నీటి శుద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. మురుగునీటి శుద్ధితో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. సుమారు నాలుగు వేల కోట్లతో ఎస్టీపీలు ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ఎస్టీపీలతోనే మురుగునీరు శుద్ధి అవుతున్నది. ఎల్బీనగర్‌లో భారతదేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని నిర్మించాం. మూసీపై 14 బ్రిడ్జిలు కట్టడానికి ప్రణాళిక రచించాం. మొత్తం రూ.20 వేల కోట్లతో మూసీ అభివృద్ధికి ప్రణాళిక రచించాం. ఇప్పుడు రేవంత్ లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు మూసీ మాటున మూటలు వెనకేస్తున్నారు. కేసీఆర్ ఎప్పుడో మూసీ పునరుజ్జీవనం పనులు మొదలు పెట్టారు. ఇప్పుడు మీరు వచ్చి కొత్తగా చేయాల్సింది ఏమీ లేదు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవు. ఏ పథకం అమలు చేయాలన్నా పైసలు లేవని మంత్రులు అంటున్నారు. మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే ప్రభుత్వం వద్ద పైసలు ఉన్నాయి. మూసీ పునరుజ్జీవనానికి రూ.లక్షన్నర కోట్లు ఖర్చవుతాయని సీఎం రేవంత్ చెప్పారు. మూసీ పునరు జ్జీవం ఎవరికోసం చేస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారానికి కాదా?. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటుంది. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదు.. లూటిఫికేషన్‌కే వ్యతిరేకం. పేదలకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుంది. ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు పోరాడుతాం. ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముందుంటారని' కేటీఆర్ చెప్పారు.

## రూ. 24,269 కోట్లతో మెట్రో రెండో దశకు ప్రభుత్వ శ్రీకారం

రెండో దశ మెట్రో రైల్ అందుబాటులోకి వస్తే సిటీలో రోజుకు మరో 8 లక్షల మంది ప్రయాణించే అవకాశం ఉంది. మెట్రో రైల్ మొదటి దశ అమలుతో దేశంలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉండగా.. ఢిల్లీ మొదటి స్థానంలో ఉంది. ఏడేళ్లు మెట్రో విస్తరణను గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించింది. రెండు, మూడో దశ నిర్మాణాలు కూడా దేశంలోని ఇతర నగరాలు పూర్తి చేశాయన్నారు. దీంతో మెట్రో సేవల్లో హైదరాబాద్ 2వ స్థానం నుంచి 9వ స్థానానికి పడిపోయింది. హైదరాబాదును ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, కలకత్తా, పూణే, నాగపూర్, అహ్మదాబాద్ నగరాలు అధిగమించాయి. కాగా మెట్రో విస్తరణపై ప్రత్యేకంగా దృష్టి సారించిన రేవంత్ రెడ్డి సర్కార్. మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకుంది. రెండవ దశలో అయిదు కారిడార్లలో 76.4 కిలో మీటర్ల మేర మెట్రో విస్తరణకు డీపీఆర్ (%ఞూ=%) సిద్దం చేసింది. దీంతో మెట్రో రెండో దశ డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండో దశలో ప్రభుత్వం ఐదు కొత్త కారిడార్‌లు ప్రతిపాదించింది. నాలుగో కారిడార్ నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు (36.8 కి.మీ).. ఐదో కారిడార్ రాయదుర్గ్ టూ కోకాపేట్ నియోపొలిస్ వరకు (11.6 కి.మీ), ఆరో కారిడార్ ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు (7.5 కి.మీ), ఏడో కారిడార్ మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు (13.4 కి.మీ), ఎనిమిదో కారిడార్ ఎల్బీనగర్ టూ హయత్ నగర్ వరకు (7.1 కి.మీ.). కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు పీపీపీ విధానంలో మెట్రో రెండవ దశ పనులకు ప్లాన్ చేస్తోంది. రెండో దశ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ. 24.269 కోట్లు. అందులో 30 శాతం అంటే రూ.7313 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం..18 శాతం అంటే రూ. 4,230 కోట్లు కేంద్ర ప్రభుత్వం వెచ్చించనుంది. 52 శాతం నిధులను రుణాలతో పాటు పీపీపీ విధానంలో సమకూర్చుకునేలా ప్రభుత్వం డిపిఆర్ సిద్ధం చేసింది.

## బౌద్ధ ధర్మంతోనే సామాజిక రుగ్మతలు దూరం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్ ః సామాజిక రుగ్మతల నివారణకు గౌతమ బుద్ధుని బోధనలు ఒకటే శరణ్యమని, గౌతముని బోధనలను ఆచరించడం ద్వారా మానవ జీవితానికి పరిపూర్ణత సిద్ధిస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కఠిన చీవర దానోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లోని మహాబోధి బుద్ధ విహార్‌ను మంత్రి ఆదివారం సందర్శించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వేడుకలను ఆయన ప్రారంభించారు. మహా బోధి దయక మండలి, మహా బోధి బుద్ధ విహార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కఠిన చీవర దానోత్సవంలో మంత్రి పాల్గొని, ప్రాచీన బౌద్ధ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం వర్షావాసం ముగించిన బౌద్ధ భిక్షువులకు వస్త్రాలను దానం చేశారు. అంతకుముందు మంత్రి జూపల్లిని బౌద్ధ భిక్షువులు ఆశీర్వదించారు. అనంతరం డా. శివనాగిరెడ్డి పాళీ భాష నుంచి తెలుగులోకి అనువదించిన బుద్ధ వంశం అనే గ్రంధాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. బుద్దిస్ట్ సాంస్కృతిక, వారసత్వ ఉత్సవాలు, త్రిపీటిక పఠన వేడుకలు, త్రిపీటికలను తెలుగులో అనువదించడానికి ఆర్థిక సహాయం చేయాలని మహాబోధి బుద్ధ విహార్ భిక్షువులు మంత్రిని కోరగా వెంటనే స్పందించిన ఆయన రూ.4 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మహా బోధి సొసైటీ, లైట్ ఆఫ్ బుద్ధధర్మ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఇండియా సంయుక్తంగా బుద్ధిస్ట్ సాంస్కృతిక, వారసత్వ ఉత్సవాలు నిర్వహించనున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 6 నుంచి 8 వరకు నాగర్జున సాగర్‌లోని బుద్ధవనం, హైదరాబాద్‌లోనూ జరిగే ఈ వేడుకలకు వివిధ దేశాల బౌద్ధ భిక్షువులు హాజరుకానున్నారని తెలిపారు. బుద్ధుని జ్ఞానమార్గం నేటి సమాజానికి ఎంతో అవసరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ సమస్త జీవరాసుల పట్ల ప్రేమ, కరుణ, అహింస, శాంతి, సహనంతో ప్రకృతితో మమేకమై జీవించాలనే మహాబోధి గౌతమ బుద్ధుని జ్ఞానమార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. అనివార్య ప్రమాదాల నుండి ప్రపంచాన్ని రక్షించుకోవాలంటే బుద్ధుడు బోధించిన ప్రేమ, దయలతో కూడిన సందేశాన్ని అనుసరించడం తప్ప మరో మార్గం లేదని తెలిపారు. బుద్ధుడు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా మనం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా విలసిల్లిన నాటి బౌద్ధారామాలను పునరుజ్జీవింపచేస్తూ తెలంగాణ కేంద్రంగా బుద్ధుని బోధనలను ప్రపంచానికి అందించాలనే ధృఢ సంకల్పంతో, కార్యాచరణతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ముందుకుసాగుతుందని వెల్లడించారు. వీటితోపాటు బౌద్ధ సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు అంకితమైన మహాబోధి బుద్ధ విహార లాంటి సంస్థలకు ప్రభుత్వం తన వంతు సహకారాన్ని అందిస్తూనే ఉందని, బుద్ధ విహార్ ధ్యాన మందిర నిర్మాణానికి ముఖ్యమంత్రి రూ.2.17 కోట్ల నిధులు కేటాయించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ భిక్షువు హిత్తిక భంటేజీ, మహాబోధి సొసైటీ జనరల్ సెక్రటరీ ఆనంద్ భంటేజీ, మహాబోధి బుద్ధ విహార్ డైరెక్టర్ బుద్ధపాల భంటేజీ, బెంగళూర్ ఎంబీఎస్ సెక్రటరీ సుగతనంద భంటేజీ, మహాబోధి రీసెర్చ్ సెంటర్ (బెంగళూర్) డైరెక్టర్ బుద్ధదత్త భంటేజీ, మహాబోధి బుద్ధ విహార్ చీఫ్ పాట్రన్ అంజనేయరెడ్డి, డా.శివనాగిరెడ్డి, బౌద్ధ ఉపాసిక, ఉపాసికలు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలువనుంది

మారనున్నారని చెప్పారు. మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించేలా ప్లాన్ చేస్తున్నామని అన్నారు. ఆ బస్సులను ఆర్టీసీ సంస్థకు అద్దెకు ఇప్పించి, దాని ద్వారా వచ్చే లాభాలతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ ఆధారిత ఖమ్మం జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ తీసుకువచ్చి మహిళలను భాగస్వాములు చేయాలని ప్రణాళికలు తయారు చేయిస్తున్నామని వివరించారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలాగా అధికారులు ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు. రాష్ట్రంలోని మహిళలను ప్రజా ప్రభుత్వం మహాలక్ష్ములుగా కొలుస్తుందని అన్నారు. ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని.. దాని ద్వారా వచ్చే డబ్బులను ప్రతినెల ఆర్టీసీకి రూ.400 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేసి ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యత అప్పగిస్తామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదిక్కుకొని బలపడితే వారి కుటుంబం బలపడుతుందని ప్రజా ప్రభుత్వం భావిస్తుందని మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

## దేశాభివృద్ధిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ది కీలక పాత్ర

లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. దేశంలోని 140కోట్ల మంది ప్రజల భాగస్వామ్యం మోదీ ప్రభుత్వానికి అవసరమని తెలిపారు. భారతదేశంలోయూత్ పాపులేషన్ ఎక్కువగా ఉందని అన్నారు. ఈ సమయంలో యువ శక్తిని వాడుకుని ప్రపంచంలోనే అగ్ర దేశంగా భారత్ ఎదగాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే యువతతో పాటు డిస్ట్రిబ్యూటర్స్ భాగస్వామ్యం కావాలని కిషన్‌రెడ్డి వెల్లడించారు. మోదీ సర్కార్ లక్ష్యమిదే.. అంటే 'లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్' అని అందరికీ తెలుసు. కానీ నా దృష్టిలో మాత్రం %ఎూ+% అంటే 'లైఫ్‌లైన్ ఫర్ ప్రాస్పరిటీ %డ% గ్రోత్' పేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడంతో %ఎూ+% సిలిండర్ల పాత్ర కీలకం. కట్టెలపొయ్యి బాధ నుంచి విముక్తి కల్పిస్తూ.. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేదే %ఎూ+%. అందరికీ.. %ఎూ+% సదుపాయాన్ని కల్పించడం, మారుమూల ప్రాంతాల వారికి సిలిండర్లు చేరవేయడం పెద్ద టాస్క్. ఈ బిగ్ టాస్క్‌ను.. కంప్లీట్ చేయడంలో %ఎూ+% అందిస్తున్న సంస్థలు పోషిస్తున్న పాత్రను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలందరికీ అందుబాటు ధరల్లో, భద్రతతో కూడిన ఇంధనం అందుబాటులో ఉంచాలనేది మోదీ సర్కారు లక్ష్యం. ఎల్పీజీ ద్వారా కాలుష్య రహిత పద్ధతిలో వంట చేసుకోవడంతో పాటు ఆరోగ్యం కాపాడుకోవడం, పర్యావరణ పరిరక్షణ, కట్టెలు-కిరోసిన్ కోసం పరిగెత్తాల్సిన అవసరం లేకపోవడం, ఆర్థిక ప్రగతికి కూడా బాటలు పడతాయి. అందుకే.. %ఎూ+% - 'లైఫ్‌లైన్ ఫర్ ప్రాస్పరిటీ %డ% గ్రోత్' అని అన్నాను. కట్టెలపొయ్యి పొగతో మన దేశంలో పేద అక్కాచెల్లెళ్ల కళ్లలో నీళ్లు రాకూడదనే లక్ష్యంతో ప్రధాని మోదీ 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' పథకాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా.. 10 కోట్లకు పైగా ఉన్న పేద మహిళలకు 'ఉజ్వల పథకం'లో భాగంగా ఉచితంగా సిలిండర్ కనెక్షన్లు ఇచ్చారు. తెలంగాణ నుంచి 15 లక్షలకు పైగా మహిళా లబ్ధిదారులు ఉన్నారు. మహిళలకు పొగనుంచి విముక్తి.. స్వేచ్ఛను కల్పించినప్పుడే మొదట కుటుంబం, ఆ తర్వాత సమాజం ముందడుగు వేస్తుంది. అందుకే మోదీ మహిళాసాధికారత కల్పించే విషయంలో.. కట్టెలపొయ్యి నుంచి విముక్తికి ప్రయారిటీ ఇచ్చారు. మోదీ ఆలోచనకు మీరు కార్యరూపాన్ని ఇచ్చారు" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.. అప్పుడే అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించుకోగలం "ఈ పథకం విజయవంతం కావడం వెనక మనం.. 'ఎల్పీజీ సబ్సిడీ'ని స్వచ్ఛందంగా వదులుకున్న వారిని అభినందించాలి. ఈ వేదిక ద్వారా సబ్సిడీ వదులుకున్న వారందరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సబ్సిడీని వారు వదులుకున్నందుకు.. పేదలకు ఉచితంగా, మధ్యతరగతికి సబ్సిడీతో సిలిండర్లు ఇవ్వడం వీలైంది. సమాజం భాగస్వామ్యం ఉంటే.. మన దేశాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చనే దానికి ఇదొక ఉదాహరణ. మన తోటివారికి ఎంత సహాయం చేస్తాం అనేదే.. మన దగ్గరున్న సంపదకు కొలమానం. డబ్బులున్న వారు.. పేదలకు ఇలాంటి సహాయం చేస్తున్నప్పుడే.. మనం బలమైన, అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించుకోగలం. 'ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన' పథకం ద్వారా.. దాదాపు 30 కోట్ల మంది ఉజ్వల లబ్ధిదారులకు.. కరోనా సమయంలో ఉచితంగా ఎల్పీజీ రీఫిల్స్ ఇచ్చాం. వీటిని కరోనా సమయంలో ప్రజలకు చేరవేయడంలో %ఎూ+% అందిస్తున్న సంస్థల సహకారాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోదు. కన్జ్యూమర్ సర్వీస్, సెక్యూరిటీ చెకప్స్ వంటివాటిలో మీపై చాలా ఒత్తిడి ఉంటుంది. అయినా రాజీ పడకుండా పనిచేస్తున్నారు" అని కిషన్‌రెడ్డి వెల్లడించారు. గ్రామీణ మహిళల సాధికారతకు బాటలు... "తెలంగాణలో దాదాపు ఇవాళ 90శాతం ఇళ్లలో ఎల్పీజీ సిలిండర్లు ఉన్నాయి. క్లీన్ ఎనర్జీ వినియోగించే విషయంలో వినియోగదారులు, సేవలందించడంలో డిస్ట్రిబ్యూటర్ల కమిట్మెంట్ కు నిదర్శనం. ఇటీవల వచ్చిన ఓ అంచనా ప్రకారం.. గ్రామీణ మహిళలు సిలిండర్ల ద్వారా.. తమ వంట సమయంలో 60% ఆదా చేసుకుంటున్నారు. ఆ సమయాన్ని ఇతర ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు వాడుతున్నారని వెల్లడైంది. %ఎూ+% సిలిండర్ల ద్వారా.. గ్రామీణ మహిళల సాధికారతకు బాటలు పడుతున్నాయనడానికి ఇదొక నిదర్శనం. గ్రామీణ ప్రాంతాల్లో 12 లక్షల కనెక్షన్లు ఉన్నాయనేది ఒక అంచనా.. ఇంకా చాలా మంది ఎల్పీజీలోకి మారుతున్నారు. దీంతో డిస్ట్రిబ్యూటర్లు కూడా పెరగాల్సి వస్తుంది. దీంతో ఉద్యోగాలు కూడా పెరుగుతాయి" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలే పొరుగున ప్రచారాస్త్రాలు

కాంగ్రెస్ శాసనమండలి సభ్యుడు టి.జీవన్‌రెడ్డి తన అనుచరుడు గంగారెడ్డి హత్యపై ఇటీవల తీవ్రంగా స్పందించారు. రోడ్డుపై బైఠాయించి నిరసన కూడా తెలిపారు. 'రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా?' అని ఆయన సొంత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తోటి కాంగ్రెస్ నాయకులు ఓదార్చడానికి రాగా మీడియా సమక్షంలోనే.. 'మీరూ, మీ పార్టీ చాలు. ఇప్పటి వరకు చాలా ఓర్చుకున్నాను. ఇక చాలు, కాంగ్రెస్ పాలనలోనే కాంగ్రెస్ వారికి భద్రత లేకుండాపోయింది' అని జీవన్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధుల శాసన సభ్యత్వం రద్దు చేయాలని ఆ మరుసటి రోజే ఆయన డిమాండ్ చేశారు. ఇదంతా గంగారెడ్డి హత్యపై అప్పటికప్పుడు జీవన్‌రెడ్డి నుంచి వచ్చిన స్పందనగా చూడలేం. జీవన్‌రెడ్డిలోనే కాదు, చాలామంది కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి ఉంది. అయితే, రేవంత్‌రెడ్డిపై అధిష్ఠానానికి నమ్మకం ఉన్నంతవరకు వారు వీర కాంగ్రెస్ వాదులుగానే ఉంటారు. ఒక్కసారి అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పలుకుబడి తగ్గితే వారు తమ విశ్వరూపం చూపిస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కూడా కాలేదు. ఇప్పటివరకు ఒక్కసారి కూడా మంత్రివర్గ విస్తరణ జరగలేదు. అసంతృప్తి ఉన్నా విస్తరణలో అవకాశం దక్కుతుందేమోననే ఆశలుండటంతోనే కొంతమంది మిన్నకుండిపోతున్నారు. కాంగ్రెస్ సీనియర్ల పరిస్థితి మింగలేక కక్కలేక అన్నట్టుగా ఉంది. పదేండ్లు విపక్షంలో ఉండి నానా తంటాలు పడి పార్టీని బతికించుకుంటే చివరి నిమిషంలో వచ్చి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని కొట్టేశారనే బాధ వారిలో స్పష్టంగా కనిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎన్నికల వ్యయం విషయంలో కాంగ్రెస్‌ను ఆదుకునే బలమైన రాష్ట్రాలు రెండే రెండు. ఒకటి కర్ణాటక, రెండవది తెలంగాణ. కర్ణాటక సర్కార్ ఇప్పటికే కుంభకోణాల్లో ఇరుక్కుంది. దాంతో తెలంగాణను మరింత జాగ్రత్తగా కాపా డుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ అధిష్ఠానంపై ఉంది. ఇది రేవంత్‌రెడ్డికి కలిసొచ్చే అంశం. దీంతో సీనియర్లు తమలో తామే కుమిలిపోతూ అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ జమానాలో రాజకీయాల్లోకి వచ్చి అలుపెరగని పోరాటం చేస్తున్న జీవన్‌రెడ్డికి కాలం కలిసిరావడం లేదు. పదేండ్ల పోరాటం తర్వాత రేవంత్‌రెడ్డి రూపంలో జీవన్‌రెడ్డిని దురదృష్టం వెంటాడుతోంది. రేవంత్‌రెడ్డి హయాంలో జీవన్‌రెడ్డికి ఎలాంటి గుర్తింపు దక్కడం లేదు. పైగా ఇంట్లోనే పొగ పెట్టినట్టు జగిత్యాల నుంచి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. అతన్ని పార్టీలో చేర్చుకోవడంపై జీవన్ రెడ్డి మొదటినుంచీ బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అతన్ని కాంగ్రెస్ హై కమాండ్ ఢిల్లీకి పిలిపించి ఏదో సర్దిచెప్పి పంపించేసింది. కొద్ది రోజులు మౌనంగా ఉన్న జీవన్‌రెడ్డి అనుచరుడు గంగారెడ్డి హత్య నేపథ్యంలో తన అసంతృప్తిని మరోసారి బయటపెట్టారు. మిగిలిన సీనియర్లు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. 'నన్నోడి తానోడేనా? తానోడి నన్నోడెనా?' అని జూదంలో తనను పందెం కాసి ధర్మరాజు ఓడిపోయినప్పుడు ద్రౌపది ప్రశ్నించినట్టు.. ఫిరాయింపుదారుల గురించి జీవన్‌రెడ్డి ఆసక్తికరమైన ప్రశ్నలు సంధించారు. బీజేపీని దేశవ్యాప్తంగా ఏ అంశం గురించైనా కాంగ్రెస్ విమర్శిస్తే.. తెలంగాణలో హస్తం పార్టీ పాలనను ఉదహరిస్తూ మోదీ ఎదురుదాడి చేస్తున్నారు. ఇక్కడి ప్రభుత్వ వైఫల్యాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణలో కాంగ్రెస్ పాలన గురిం చి మోదీ ప్రస్తావిస్తున్నారు. దాన్ని ఒక ఆయుధంగా వాడుకుంటున్నారు. 'అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను కేసీఆర్ చేర్చుకున్నారు కాబట్టి, మనం చేర్చుకున్నాం' అని చెప్తున్నవారిని ఆయన ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. 'కాంగ్రెస్ పార్టీ కేసీఆర్‌ను అనుసరించాలా? లేక సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని అనుసరించాలా? కేసీఆర్ మన నాయకుడా? లేక సోనియాగాంధీ, రాహుల్‌గాంధీనా? అంటూ కాంగ్రెస్‌ను కడిగిపారేశారు. పార్టీ ఫిరాయించిన నేతల సభ్యత్వం రద్దు చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రాష్ట్రంలో మాత్రం పార్టీ మారిన వారిని ఎలా సమర్థిస్తారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి హై కమాండ్ అండ తప్ప రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల మద్దతు లేదనే చెప్పాలి. మూసీ వ్యవహారంలో ఇన్ని విమర్శలు వస్తుంటే కనీసం నల్లగొండ జిల్లా నాయకులైనా స్పందించరా? అని రేవంత్ ఆవేదన వ్యక్తం చేయాల్సి వచ్చిందంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఆయన ఆవేదన వ్యక్తం చేసిన తర్వాత ఇంకా కాంగ్రెస్‌లో చేరని గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటిపైకి దాడికి వెళ్లినా, ఎవరేం చేసినా ఎవరినీ ఏమీ అనలేని పరిస్థితి రేవంత్ రెడ్డిది. మాజీ మంత్రి కేటీఆర్‌ను, సినీ నటుడు నాగార్జున కుటుంబాన్ని మంత్రి కొండా సురేఖ అసభ్యకరంగా దూషించి పార్టీ పరువు తీసినా మందలించలేని పరిస్థితి. అవేం మాటలని మంత్రిని న్యాయస్థానం తప్పుపట్టినా తనకు సంబంధం లేని విషయం అన్నట్టుగానే సీఎం మౌనంగా ఉండిపోయారు. తన అనుచరులను అరెస్ట్ చేశారని ఓ మంత్రి వెళ్లి సీఐ కుర్చీలో కూర్చున్నా మందలించలేని దుస్థితి. ఒకవేళ ఏదైనా ఉంటే హై కమాండ్ అడగాల్సిందే తప్ప రేవంత్ రెడ్డి అడిగే పరిస్థితి లేదు. పార్టీలో అందరూ రేవంత్ రెడ్డి కన్నా సీనియర్లే కావడం అందుకు ప్రధాన కారణం. అవకాశం ఉన్న చోట గతంలో టీడీపీలో తనతో పాటు పనిచేసిన వారికి రేవంత్‌రెడ్డి అవకాశం కల్పిస్తున్నారు. మొదటినుంచి కాంగ్రెస్‌లో ఉన్న వారికంటే టీడీపీ నుంచి వచ్చినవారికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు జీవన్‌రెడ్డి ఫిర్యాదు చేశారు.

## కేటీఆర్ నివాసం దగ్గర ఉద్రిక్తత..

ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకుని నిరసనలు తెలిపారు. సెర్చ్ వారెంట్ లేకుండా లోనికి వెళ్లేందుకు పోలీసులు యత్నించడంతో వారిని అడ్డగించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలతో పోలీసులు వాగ్వాదానికి దిగారు. రాజ్ పాకాల నివాసంలోకి వెళ్లకుండా అడ్డుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, కేపీ వివేకానంద, కల్వకుంట్ల సంజయ్‌తో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్న పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారు. ఎమ్మెల్యేలను నెట్టుకుంటూ లోనికి వెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలతో వాగ్వాదానికి దిగారు. దీంతో బీఆర్ఎస్ నేతలు కేపీ వివేకానంద, బాల్క సుమన్, రాజుసాగర్, రాకేశ్, ఆశిష్ యాదవ్ సహా 15 మంది అరెస్టు చేశారు. రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక చివరికి కుటుంబసభ్యులు కలిసి జరుపుకుంటున్న వేడుకను రేవ్ పార్టీగా చిత్రీకరించారని కల్వకుంట్ల సంజయ్‌కుమార్ మండిపడ్డారు. నీచ ప్రచారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గు ఉండాలని విమర్శించారు.

### కేటీఆర్‌ను ఎదుర్కోలేక.. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోంది..

రేవంత్ రెడ్డి సర్కార్ అనుసరిస్తున్న ప్రతీకార రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్‌ను హరీశ్‌రావు ఖండించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్ద ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులను అరెస్టు చేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు.

## మూసీకి పునరుజ్జీవం కల్పిద్దాం..

ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిదని ప్రశంసించారు. ఇక నుంచి ప్రతీ ఏడాది సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించాలని ఈ వేదిక నుంచి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సదర్ అంటే యాదవుల ఖదర్ అని ఉద్ఘాటించారు. యాదవులు రాకీయంగా ఎదగాలని అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తామని మాటిచ్చారు. ఈ నగరం అభివృద్ధి చేయడానికి యాదవ సోదరులు అండగా నిలబడాలని కోరారు. ఏ శక్తులు అడ్డువచ్చినా హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీది అని తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరచబోతున్నామని చెప్పారు. యాదవ సోదరులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఆనాడు ముషీరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్‌ను గెలిపించి ఉంటే.. యాదవుల వైపు నుంచి మంత్రిగా నిలబడేవారని చెప్పారు. ఆయన ఓడినా యాదవ సోదరులకు ప్రాధాన్యత ఉండాలని అనిల్‌కు రాజ్యసభ ఇచ్చానని గుర్తుచేశారు..యాదవ సోదరులారా ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఒడిద్దామని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## మహారాష్ట్రలో ఒంటరిగా గెలవలేం..

### అంగీకరించిన డిప్యూటీ సీఎం ఫడ్నవీస్

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా విజయం సాధించలేదని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం- బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ పేర్కొన్నారు. కానీ, అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఓ టీవీ చానెల్ నిర్వహించిన సదస్సులో ఆయన చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఆచరణాత్మకంగా వ్యవహరించాలని అన్నారు. మహాయుతి పక్షాలు బీజేపీతోపాటు సీఎం ఏక్ నాథ్ షిండే సారధ్యంలోని శివసేన, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ ఎన్నికల్లో వజియం సాధిస్తాయని ఫడ్నవీస్ పేర్కొన్నారు. మూడు పార్టీలు సాధించే ఓట్లతో తప్పక విజయం సాధిస్తామని అని చెప్పారు. ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగ పడి తిరుగుబాటు అభ్యర్థులుగా మారే పరిస్థితిపై ఫడ్నవీస్ స్పందిస్తూ.. కొందరు నేతలకు అవకాశం లభించక పోవడం కాస్త బాధగానే ఉందని చెప్పారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో 288 స్థానాలకు బీజేపీ 121 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

## యమునలో మునకేసి.. అస్వస్థతకు గురై..

### బెడిసి కొట్టిన బీజేపీ నేత నిరసన

### అనారోగ్యంతో దవాఖాన పాలు

న్యూఢిల్లీ,: కాలుష్య కాసారంగా మారిన యమున నదిలో మునకేసిన ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ అస్వస్థతకు గురయ్యారు. ఆప్‌పై నిరసనగా చేపట్టిన 'యమునా స్నానం' ఆయనను దవాఖాన పాలు చేసింది. ఒంటిపై దురదలు, శ్వాసలో ఇబ్బంది సమస్యలతో ఆయన శనివారం ఢిల్లీలోని ఓ నర్సింగ్ హెూమ్‌లో చేరారు. యమున నది ప్రక్షాళన విషయంలో ఆప్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఆ నది శుద్ధికి కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తూ గురువారం ఆయన యమునలో స్నానం చేశారు. స్నానం చేసిన కొద్ది సేపటికే ఆయన ఒంటిపై దద్దుర్లు రావడంతో పాటు ఊపిరి తీసుకోవడంలో స్వల్పంగా ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో ఆయన దవాఖానకు వెళ్లగా వారు మూడు రోజులకు మందులు ఇచ్చారు. అనారోగ్య సమస్యలు తీవ్రం కావడంతో ఆయన శనివారం అదే దవాఖానలో చేరారు. అయితే ఇలాంటి నాటకాలతో యమున నది ప్రక్షాళన కాదని సచ్‌దేవ్ తెలుసుకోవాలని ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ వ్యాఖ్యానించారు.

## వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ

# ప్రమాణ స్వీకారోత్సవం

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవము 2024-26 ఆదివారం ఐటిఐ గ్రౌండ్ లో ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా వాకర్ అసోసియేషన్ కోఆర్డినేటర్ అన్నెడి వెంకటరెడ్డి అధ్యక్షత వహించి నూతన అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వాకర్ సభ్యులందరూ వారి ఆరోగ్యం కాపాడుకుంటూ స్నేహభావంతో మెదడుతూ సమాజ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని దానికి తోటి వాకర్లందరూ కార్యవర్గానికి సహకరించాలని వాకింగ్ ట్రాక్ గురించి అధికారులతో కలిసి డెవలప్మెంట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షులైన కొట్టే లక్ష్మయ్య మాట్లాడుతూ సభ్యులు నాపై పెట్టిన గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని, నా శాయశక్తుల గ్రౌండులో లైటింగ్ జిమ్ పూర్తి పరికరాలు ట్రాక్ రిపేరుకు పాలకులు మరియు ప్రభుత్వ అధికారులచే మాట్లాడి పూర్తి చేపిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 ఏరియా వైస్ ప్రెసిడెంట్ గారైన టి .కుమారస్వామి, గవర్నర్ గారైన పి ఎల్ల గౌడ్ ,కే భారతి నూతన గవర్నర్ గారు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏరియా కోఆర్డినేటర ఏ. సుధాకర్ రావు ,డిప్యూటీ గవర్నర్ బి జగదీశ్వర్ గౌడ్, మరియు ఇంకొక డిప్యూటీ గవర్నర్ జీ రమణారెడ్డి గారు పాల్గొన్నారు. అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ రాజమల్లు, ఉపాధ్యక్షులు జి కుమారస్వామి ,జాయింట్ సెక్రటరీ ఏ కృష్ణారెడ్డి, క్యాషియర్ దిటీ సతీష్ ,కార్యవర్గ సభ్యులు ధరణి సతీష్, గోపు శ్రీనివాస్, డాక్టర్ రాజమౌళి, ఎలువాక రమేషు ,ఏ చంద్రారెడ్డి, ఆర్ శ్రీకాంత్, వి నరేందర్, వి.వి.రమణ ,బి వెంకన్న జి వెంకటేశం ఎస్ టి అతీఫ్ మరియు సలహాదారులైన ఎస్ సంపత్ రెడ్డి, సిహెచ్ కొమరయ్య, కే సుధాకర్, వి దశరథం తదితరులు పాల్గొన్నారు.




# మల్టిపర్పస్ విధానం రద్దు చెయ్యాలి

## - పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలి - గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీపెల్లి రవీందర్, ఎండి ఖాజా

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం గ్రామ పంచాయతీ యూనియన్ ముఖ్య కార్యకర్తలు సమావేశం గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీపెల్లి రవీందర్, ఖాజా మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి 2వ పిఆర్సి వర్తింపచేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, సోమవారం మండల కార్యాలయల ముందు చేపట్టే ధర్నా,జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.గ్రామ పంచాయతీ కార్మికుల పర్మినెంట్, వేతనాల పెంపు, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు తదితర డిమాండ్ల సాధనకై రాష్ట్రంలో 34 రోజుల సమ్మె సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సమ్మెకు మద్దతు ప్రకటించి సమ్మె టెంట్ల వద్దకు వచ్చి పంచాయితీ కార్మికుల పోరాటానికి అండగా నిలిచిందని అన్నారు.కానీ అధికారం వచ్చాక కార్మికుల సమస్యలు పట్టనట్టు వ్యవహరించటం సరైంది కాదని అన్నారు.ఇప్పటికన ప్రభుత్వం స్పందించి మల్టిపర్పస్ విధానం రద్దు చేయకుంటే నవమార్ 4, 5 తేదీల్లో 48 గంటల దీక్షలు చేపడుతామని అనంతరం సమ్మెకు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి తిరుపతి,జంగవెల్లి నరేష్, అశోక్, ముస్థాప కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## సోమారపు లావణ్య ఆధ్వర్యంలో బిజేపి పార్టీ 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భారీ స్పందన



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** స్థానిక ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ వారాంతపు సంతలో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ గొట్టేముక్కుల సురేష్ రెడ్డి హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అలాగే మన దేశ భవిష్యత్తు బాగుండాలంటే నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి భారీగా తరలివచ్చారు. ప్రపంచంలోని అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి నిలుస్తుందని అన్నారు. దేశ అభివృద్ధి, రక్షణకు బిజెపి పాటుపడుతుందని ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వాన్ని స్వీకరించాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు భారీ స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ప్రబారి ఆరుముళ్ళ పోచం, రామగుండం ప్రబారి క్యాతం వెంకటరమణ, దళిత మోర్చ జనరల్ సెక్రెటరీ కాసిపేట శివాజీ, సోమారపు అరుణ్ కుమార్ లావణ్య, మంజుల, శ్వేత, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**ముత్తారం.అక్టోబర్.27.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం జడ్పీహెచ్ఎస్‌లో గతంలో ఉపాధ్యాయుడిగా పనిచేసి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ 2024 అవార్డును అందుకున్న తాడూరి సంపత్ కుమార్ ను ముత్తారంలో పూర్వపు ఉపాధ్యాయులు, అప్పుడు పనిచేసిన కాలం నాటి సర్పంచ్ వకుళరాణి-శంకర్, విద్యార్థులు ఆదివారం రోజున ఘనంగా సన్మానించారు. తనతో పని చేసిన మండల ఉపాధ్యాయులు, పూర్వపు పాఠశాల ఉపాధ్యాయులు సంపత్ కుమార్ యొక్క పనితీరును విశిష్ట వ్యక్తిత్వాన్ని, విద్యా సేవలను అందరు కొనియాడారు.తన ఉపాధ్యాయ జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ముత్తారం పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చొరబాట్లకు మమత సర్కారే కారణం: అమిత్‌షా

కోల్‌కతా: బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వం చొరబాట్లను ప్రోత్సహిస్తోందని కేంద్రహోం మంత్రి అమిత్‌షా ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ ముందున్న పెద్ద టార్గెట్ అన్నారు. ఆదివారం(అక్టోబర్ 27) కోల్‌కతాలో పర్యటన సందర్భంగా బీజేపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. బెంగాల్‌లో చొరబాట్లను తక్షణమే ఆపాలన్నారు. బెంగాల్‌లో చొరబాట్లు,అవినీతి ఆగాలంటే 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తేనే సాధ్యమన్నారు.బెంగాల్‌లో మహిళలకు భద్రత లేదని చెప్పడానికి సందేశ్ ఖాలీ హింస,ఆర్‌జీ కర్ ఆస్పత్రి ఘటనలే నిదర్శనమన్నారు. అక్రమ వలసలు పెరగడం వల్ల దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అమిత్ షా ఆందోళన వ్యక్తంచేశారు. చొరబాట్లను ఆపినప్పుడే బెంగాల్‌లో శాంతి నెలకొంటుందన్నారు.కాగా, పశ్చిమబెంగాల్లో రూ.500 కోట్లతో నిర్మించిన ల్యాండ్‌పోర్ట్‌ను అమిత్‌షా ప్రారంభించారు. దీపావళి తర్వాత జార?ండ్‌లో ప్రధాని ఎన్నికల ప్రచారం.

## మర్యాదగాపూర్వకంగా కలిసిన మానకొండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు



**కరీంనగర్ టౌన్, అక్టోబర్27(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు తుంకుంట ఆంక్షరెడ్డి గజ్వేల్‌లోని తన నివాసంలోని మర్యాద పూర్వకంగా కలిసిన మానకొండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కనకం రాకేష్, ఎల్కపల్లి సిద్ధార్థ ముక్కెర సతీష్ మారుపాక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలి

### - ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ధర్మారం, అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చింతల తిరుపతి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఫోరం ప్రధాన కార్యదర్శి హన్మాన్ సింగ్, ఉద్యమకారులు పాకాల రాజయ్య, మూల మల్లేశం, పాక వెంకటేశం, సొల్లు ఓదెలు, దేవి వీరేశం, పుట్ట శ్రీనివాస్, చొప్పదండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన కరీంనగర్ వాకర్స్ అసోసియేషన్



**సుల్తానాబాద్, అక్టోబర్ 27( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్ ను వరంగల్, కరీంనగర్ జిల్లాల వాకర్స్ అసోసియేషన్, రైస్ మిల్ ప్రతినిధులు, సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 9వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు, పార్టీకి అండగా నిలిచిన వారికి రానున్న రోజుల్లో గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు తడక కుమారస్వామి, ఎల్లా గౌడ్, సుధాకర్ రావు, బూర జగదీశ్వర్ రెడ్డి, గుడిపాటి రమణారెడ్డి, కూరాకుల భారతి, కస్తూరి రాజు, రవి, కాంగ్రెస్ నాయకులు మేంగాని శ్రీను ,నాగుల కుమారస్వామి, పోచన్న, శ్రీగిరి సుధాకర్, టికే రాజు, అపాల తిరుమల, నయీమ్, ఆసిఫ్, సలీం, మేరాజ్, బాబర్ ,తదితరులు పాల్గొన్నారు.

## దీపావళికి కూటమి ప్రభుత్వం ఇచ్చే కానుక ఇదేనా?.వైఎస్ జగన్

**తాడేపల్లి:** 'కరెంట్ చార్జీలు పెంచడమేనా, ప్రజలకు ఇస్తున్న దీపావళి కానుక' అంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్విట్ చేశారు. 'కరెంట్ ఛార్జీలు పెంచడమేనా, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న దీపావళి కానుక.. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, అవసరమైతే విద్యుత్ ఛార్జీలను 30 శాతం తగ్గిస్తామని ఎన్నికల ముందు ప్రచారంలో మీరిచ్చిన హామీ ఏమైంది చంద్రబాబు? టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే విద్యుత్తు ఛార్జీలను తగ్గించే వాళ్లం అని చెప్పిన మీరు ప్రజలు ఎంత వద్దని వేడుకున్నా వినిపించుకోకుండా రూ.6,072.86 కోట్ల భారం వేయడం భావ్యమేనా చంద్రబాబూ? ఎన్నికల ముందు అధికారం కోసం ఇచ్చిన హామీ మేరకు, ఈ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలని వినియోగదారులు చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం ఎందుకు పెడచెవిన పెట్టింది. ప్రజలపై అదనపు ఛార్జీలను వేయడమేనా మీ విజన్. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంత భారీ స్థాయిలో విద్యుత్ ఛార్జీలు పెంచి మాట తప్పడమే మీ నైజమని మరోసారి రుజువు చేశారు.' అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.

# సంపాదకీయం

## ప్రశ్నించే హక్కునూ కాలరాస్తరా?

2024, ఫిబ్రవరి 6న ముఖ్యమంత్రి రేవంత్ కార్యాలయంలో మూసీ నది సుందరీకరణ కోసం ఓ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మెయిన్‌హార్ట్' అనే సంస్థ పాల్గొన్నది. ఈ సమావేశ అనంతరం మూసీ నది సుందరీకరణ కోసం మెయిన్‌హార్ట్ సంస్థ ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి కార్యాలయం మీడియాకు ప్రకటించింది. అయితే, రాష్ట్ర ప్రజానీకం గమనించవలసిన ముఖ్య విషయం ఏమంటే%ౕ% 2024, జనవరి 22 నాడే మెయిన్‌హార్ట్ సంస్థతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుబాయ్‌లో పర్యటించారు. ఒక ప్రైవేట్ కంపెనీకి ఎలాంటి కాంట్రాక్టులు దక్కకముందే, ఎలాంటి సమావేశాలు జరగకముందే రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి ఆ ప్రైవేట్ కంపెనీ యజమానితో కలిసి విదేశీ పర్యటన చేయడం ఆశ్చర్యకరం. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ కోసం, కన్సల్టెంట్ సర్వీసుల ఎంపిక ప్రక్రియ కోసం నిర్వహించిన టెండర్లపై నాకే కాదు, రాష్ట్ర ప్రజలకు కూడా ఎన్నో సందేహాలు కలు గుతున్నాయి. ఈ టెండర్ ప్రక్రియను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే, కావాలనే 'మెయిన్‌హార్ట్' కంపెనీకి అప్పగించినట్టు అర్థమవుతున్నది. రాజకీయ నాయకుల జోక్యం కారణంగానే రేవంత్ ప్రభుత్వం టెండర్ నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలకు బలం చేకూరుతున్నది. అందుకోసమే ప్రాజెక్టు వ్యయం రూ.50,000 కోట్ల నుంచి ఏకంగా రూ.1.50 లక్షల కోట్లకు పెరిగిందనే చర్చ రాష్ట్రంలో జరుగుతున్నది. అంతేకాదు, ముఖ్యమంత్రి రేవంత్ కూడా పదే పదే 'మెయిన్ హార్ట్' సంస్థ తరఫున ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఈ కంపెనీని తానే ఎంపిక చేసినట్టు చెప్పడం కూడా టెండర్ నిబంధనలను ఉల్లంఘించడమే. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వం మూసీ నదిని సుందరీకరణ చేయబోతున్నదని ప్రకటించారు. ఆ తర్వాతనే ఎంఆర్‌డీసీఎల్ అధికారులు మూసీ ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ కోసం కంపెనీల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వం ఆసక్తి గల కంపెనీల నుంచి ఫిబ్రవరి 5న టెండర్లను ఆహ్వానించింది. ఇందులో 10 కంపెనీలు బిడ్లు దాఖలు చేయగా, వాటితో ప్రీ బిడ్ మీటింగ్ నిర్వహించారు. తర్వాత టెండర్ల విషయంలో ఏడు కంపెనీలకు మాత్రమే టెక్నికల్‌గా అర్హత ఉన్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత ఏప్రిల్ 10న రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్‌ఎఫ్‌పీ)ల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి, జూన్ 24ను ఆఖరి తేదీగా నిర్ణయించింది. అయితే, అర్హులైన ఏడు కంపెనీల్లో ఐదు కంపెనీలు మాత్రమే స్పందించి ఆర్‌ఎఫ్‌పీలను సమర్పించాయి. వాటిలో ఎస్‌ఏఐ కన్సల్టెన్సీ కంపెనీ అతి తక్కువకు బిడ్డింగ్ చేసింది. అయినప్పటికీ ఆరు నెలల తర్వాత సాంకేతిక కారణాలను ఉటంకిస్తూ, ఇతర వివరణలేవీ ఇవ్వకుండానే ఆర్‌ఎఫ్‌పీలను ఎంఆర్‌డీసీఎల్ రద్దుచేసింది. ఎంఆర్‌డీసీఎల్ రద్దుచేసిన ఈ తీరు పలు అనుమానాలకు తావిస్తున్నది. ఈ టెండర్‌లో సాయి కన్సల్టెన్సీ రూ.60 కోట్లకు అతితక్కువగా బిడ్ చేసిన కంపెనీ. ఆ తర్వాత వారం రోజులకు ముందే ప్రభుత్వం మరోసారి ఆర్‌ఎఫ్‌పీలను ఆహ్వానించింది. కానీ, ఆ సమయానికి కేవలం ఎల్‌ఈఏ అసోసియేట్స్, మెయిన్‌హార్ట్ కంపెనీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందులో ఎల్‌ఈఏ కంపెనీ రూ.141 కోట్లకు బిడ్ దాఖలు చేయగా, మెయిన్‌హార్ట్ కంపెనీ రూ.143 కోట్లకు బిడ్ దాఖలు చేసింది. ఈ లెక్క ప్రకారం మూసీ సుందరీకరణ ప్రాజెక్టును ఎల్‌ఈఏ కంపెనీకే ఎంఆర్‌డీసీఎల్ అధికారులు అప్పగించాల్సి ఉన్నది. కానీ, వారం రోజుల తర్వాత సాంకేతిక కారణాలను చూపుతూ ఎల్‌ఈఏ కంపెనీని తిరస్కరించినట్టు మెయిన్‌హార్ట్ మాత్రమే పోటీలో మిగిలిందని ప్రభుత్వం చెప్పింది. ఆ తర్వాత రూ.141 కోట్ల బిడ్‌తో 'మెయిన్‌హార్ట్'ను ఎల్-1గా ప్రకటించారు. ఈ మూడు అంశాల నేపథ్యంలోనే మూసీ సుందరీకరణ ప్రాజెక్టు-మెయిన్‌హార్ట్ సంస్థ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమయ్యాయి. అందుకే, రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టు డీపీఆర్‌ను అందించగలిగే అనేక సంస్థలను ఆకర్షించడంలో ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అయింది? ఈ టెండర్లలో అధిక సంఖ్యలో కంపెనీలు పాల్గొనేలా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? వంటి అనుమానాలు ప్రజల్లో సహజంగానే తలెత్తుతున్నాయి, తలెత్తాయి కూడా. అందుకే, ఇంత పెద్ద ప్రాజెక్టు ప్రాపర్టీ మేనేజ్‌మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనే విమర్శలు వచ్చాయి. అయితే, పలు సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులు తొలగించి, క్షమాపణలు చెప్పాలని 'మెయిన్‌హార్ట్' సంస్థ నాకు లీగల్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. సదరు సంస్థ పంపిన లీగల్ నోటీసుల్లోనే తనపై ఉన్న ఆరోపణలను ఒప్పుకున్నది. అయితే ఈ సందర్భంగా మెయిన్‌హార్ట్ కంపెనీ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకోవాల్సిన అవసరం ఉన్నది. పాకిస్థాన్‌లో జరిగిన రెండు భారీ కుంభకోణాలకు, మెయిన్‌హార్ట్ కంపెనీకి సంబంధాలున్నాయి. రావీ రివర్ ఫ్రంట్ కాంట్రాక్టులో లాహోర్ డెవలప్‌మెంట్ అథారిటీ వాళ్లు మెయిన్‌హార్ట్ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం వాటిలో ఒకటి కాగా, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి జరిగిన రూ.3,000 కోట్ల కుంభకోణంలో ఈ కంపెనీకి ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయడం రెండ వది. కంపెనీ యజమానులు పరారీలో ఉన్న ట్లు ఆ నోటీసులో పేర్కొనడం గమనార్హం. ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా కోర్టు పత్రాల రూపంలో ఉన్నాయి. అంతేకాకుండా, పాట్నా విమానాశ్రయంలో మెయిన్ హార్ట్ కంపెనీ అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కూడా సదరు కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టింది. వీటికి సంబంధించి ఆర్టీఐ ద్వారా బయటికి వచ్చిన సమాచారం, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు కోర్టుకు సమర్పించిన పత్రాలు కూడా ఉన్నాయి. ఝూర?ండ్‌లో కాంగ్రెస్, జేఎంఎం పార్టీలతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం ఉన్నది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ ఇండియా కూటమిలో భాగస్వామి. అయినప్పటికీ హేమంత్ సోరేన్ కూడా మెయిన్‌హార్ట్‌పై సీబీఐ విచారణ కోరారు. అంతేకాదు, ఝూర?ండ్‌లో కూడా మెయిన్‌హార్ట్ సంస్థ బ్లాక్‌లిస్ట్‌లో ఉండటం గమనించాల్సిన విషయం. ఒక బాధ్యత గల తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్‌ఎస్‌లో నేను సోషల్ మీడియా కన్వీనర్‌గా కొనసాగుతున్నాను. మా పార్టీ తరఫున టీవీ చర్చల్లోనూ పాల్గొం టాను. అంతేకాదు, ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధన విద్యార్థిగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే తప్పుడు నిర్ణయాలను విశ్లేషించి ప్రశ్నించే హక్కును ప్రజాస్వామ్యం నాకు కల్పించింది. మూసీ నది సుందరీకరణ కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చవుతా యని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారు. ఆయన రాజకీయ బృందాలను వెంట పెట్టుకొని తెలంగాణ ప్రజల సొమ్ముతో దుబాయ్, లండన్, సియోల్ లాంటి నగరాల్లో కూడా పర్యటిస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే ఎలాంటి డీపీఆర్, డిజైన్ లేకుండానే పేద ప్రజల ఇండ్లను కూల్చి వేస్తున్నది. ఒక రాష్ట్ర పౌరునిగా ఇందుకు సంబంధించిన ఏ అంశంలోనైనా ప్రభుత్వాన్ని, ప్రాజెక్టును చేపట్టిన మెయిన్‌హార్ట్ సంస్థను ప్రశ్నించే హక్కు నాకున్నది. అది నా బాధ్యత కూడా. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశం. అలాంటి కాంట్రాక్టును ఇప్పటికే రకరకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న 'మెయిన్‌హార్ట్' సంస్థ దక్కించుకోవడం నన్ను విస్మయానికి గురిచేసింది. అందుకే సదరు కంపెనీకి సంబంధించిన గత చరిత్రను ప్రజలకు చెప్పదలచుకున్నాను. అందులో భాగంగానే ఈ తతంగాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశాను. అందుకే, రాష్ట్ర ప్రభుత్వం కేసులని, లీగల్ నోటీసులని నన్ను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణ ఉద్యమంలోనే ఎన్నో కేసులను ఎదుర్కొన్న నన్ను ఇలాంటి కేసులు ఎలాంటి భయానికి గురిచేయవు. అలాచేయడం కూడా ఈ ప్రభుత్వానికి సరికాదు. ఇది ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే. తెలంగాణ ప్రజల తరఫున, మూసీ నది పరీవాహక ప్రాంతంలో నివసించే స్థానికుల పక్షాన ఎంతటి న్యాయ పోరాటానికైనా నేను సిద్ధం.

# పత్తికి మొగ్గుచూపుతున్న రైతులు



### నకిలీ విత్తనాలపై కన్నేసిన అధికారులు

ఆదిలాబాద్ : ఊహించినట్టుగానే ఈ ఏడాది కూడా జిల్లాలో పత్తి పంటే అధిక విస్తీర్ణంలో సాగు చేయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వరికి నీటి తడులు ఎకకువగా అవసరంతో పాటు, ఖర్చుకూడా తడిసి మోపెడు అవుతోంది. కూలీల సమస్య కూడా ఉంటోంది. దీనికితోడు పత్తి తప్ప ఏ పంట వేసినా కోతుల బెడద కూడా దెబ్బతీస్తోంది. ఈ క్రమంలో రైతులు వరికన్నా పత్తి మేలని భావిస్తున్నారు. మరోవైపు రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ పత్తి విత్తన కంపెనీలు ఏటా ముంచుతున్నాయి. అయితే ఈయేడు ఇప్పటినుంచే దాడులు చేసి పట్టుకుంటున్నారు. రైతులు విత్తన కొనుగోళ్లో జాగ్రత్తగా ఉండేలా హెచ్చరికలు చేస్తున్నారు. పత్తికి తోడు కంది, వరి, జొన్న, పెసర, మినుములు వంటి ఇతర పంటలను కూడా సాగు చేయవచ్చని అధికారులు సూచనలు వేశారు. ఇవి కాకుండా పోషకాహార పంటలైన చిరుధాన్యాల పంటలను సాగు చేసేందుకు ప్రత్యేకంగా చర్య లు చేపడుతున్నారు. ఇందుకు గాను వందశాతం సబ్సిడీపై రైతులకు చిరుధాన్యం విత్తనాలను పంపిణీ చేయనున్నారు. ఇవి కాకుండా ఉద్యానవనశాఖ ద్వారా వివిధ రకాల కూరగాయాల పంటలు సాగు అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా కాగజ్ నగర్, ఆసిఫాబాద్ పట్టణాలకు సమీపంలో ఉండే మండలాల్లో కూర గాయాల సాగును ప్రొత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. జిల్లాలో పత్తి సాగుకు సంబంధించి యేటా అంచనాలకు మించి ఉంటున్న నేపథ్యంలో సీజన్ ప్రారంభమైన తర్వాత సాగు విస్తీర్ణం కాస్తా అటు ఇటుగా మారే అవకాశాలున్నాయని చెబుతున్నారు. దుక్కులు చేస్తూ తొలకరి వర్షానికే విత్తనాలు పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మెట్ట పంటలను పక్కన పెడితే వరి సాగులో జీలుగ పంటను నాటి రసాయన ఎరువుగా రైతాంగం ఉపయోగిస్తున్నది. విత్తనాలను జిల్లాలోని మండలాల పరిధిలో ఉన్న ఆగ్రో సెంటర్లు, ప్రాథమిక సహకార సంఘాలు, సీసీ ఎం ఎస్ విక్రయ కేంద్రాల్లో అందు బాటులో ఉంచారు. జిలుగ విత్తనాలను కావాలనుకునే రైతాంగం సంబంధిత మండలాలకు చెందిన వ్యవసా యాధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకొని కొనుగోలు కేంద్రాల్లో రాయితీపై ఈ విత్తనాలను పొందే వీలు కల్పించారు.

అవసరమైన ఎరువులు, విత్తనాలు..

వానాకాలం పంటల సాగుకు రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు జిల్లా వ్యవసాయ శాఖ కసరత్తు పూర్తి చేసింది. రైతులు ఏ విత్తనం కొనుగోలు చేసినా దుకాణాల నుంచి రశీదులు తప్పకుండా తీసుకొని భద్రపరుచు కోవాలన్నారు. విత్తనాల నాణ్య తలేని కారణంగా రైతులు పంటలు నష్టపోతే ఆ రశీదుల ఆధారంగా సదరు కంపెనీలపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# ప్రజలకు కాంగ్రెస్ కరెంట్ షాక్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ సరఫరా లేక అంధకారంలో మగ్గవలసి వస్తుందని ఉమ్మడి ఏపీ చివరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రజలను భయపెట్టారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ హయాంలో నిత్యం విద్యుత్ కోతలతో సతమతమయ్యారు. అనేక చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు మూతపడ్డాయి. ఎంతోమంది ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ సర్కార్ మొదట విద్యుత్‌రంగంపైనే దృష్టి సారించింది. ఈ క్రమంలోనే పదేండ్ల పాటు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సుపరిపాలనను అందించింది. అయితే, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలుచేయకపోగా ఇప్పుడు ప్రజలకు కరెంట్ షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతుండటం ఆందోళనకరం. పరాయి పాలకుల హయాంలో కరెంటు సమస్యలతో అతలాకుతలమైన తెలంగాణ ప్రాంత ప్రజలు పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఊపిరి పీల్చుకున్నా రు. కేసీఆర్ హయాంలో విద్యుత్‌రంగ స్వరూపమే మారిపోయింది. ప్రణాళికా బద్ధంగా కేసీఆర్ చేపట్టిన చర్యలతో విద్యు త్తు కోతలకు అడ్డుకట్ట పడింది. విద్యుత్తు ఉత్పాదనలో తెలంగాణ మిగులు రాష్ట్రం గా అవతరించింది. అయితే, రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఒక్కసారిగా విద్యుత్ సంక్షోభం తలెత్తింది. విద్యుత్ ఉత్పాదన, నిర్వహణా లోపాల కారణంగా కోతలు పునరావృతమవుతున్నాయి. అయితే, ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ చార్జీల పెం పుతో పెనుభారం మోపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధపడుతుండటం ఆందోళనకరం. ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించి గద్దెనెక్కిన కాంగ్రెస్.. ప్రజలు హామీలు అమలుచేయాలని ఒత్తిడి చేస్తుండటంతో వారిపై రకరకాల పన్నుల భారాన్ని మోపుతున్నది. తెలంగాణలోనే కాకుండా కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ అక్కడి ప్రభుత్వాలు దొడ్డిదారిన ప్రజలపై భారం మోపుతున్నాయి. గ్యారెంటీలను అమలుచేయలేక కుంటిసాకులతో కాలయాపన చేస్తున్నాయి. ఒక ప్రణాళిక లేని పాలనతో తప్పటడుగులు వేస్తున్న కాంగ్రెస్ సర్కార్ విద్యుత్ చార్జీలు పెంచాలనే ప్రతిపాదనలను తెరపైకి తీసు కువచ్చింది. తద్వారా ప్రజలపై రూ.18, 500 కోట్ల మేర అదనపు భారం పడే అవ కాశాలున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో రూ.14,222 కోట్లు ఆదాయలోటు ఉన్నదని డిస్కంలు విద్యుత్ నియంత్రణ మండలిలో పిటిషన్ దాఖలు చేశాయి. ఉత్పత్తి సంస్థల నుంచి కొనుగోలు చేస్తున్న కరెంట్‌కు, వినియోగదారులకు పంపిణీ చేస్తున్న కరెంటుకు మధ్య భారీ లోటు ఉన్నదని, దాన్ని పూడ్చేందుకుగాను చార్జీల పెంపునకు అవకాశమివ్వాలని ఈఆర్సీకి విన్నవించాయి. అయి తే, వాస్తవ రెవెన్యూ వ్యత్యాసం రూ.5,95 8 కోట్లు మాత్రమే ఉంటుందని ఎస్పీడీసీఎల్ అంచనా వేస్తుండటం గమనార్హం. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ఇప్పటికే వ్యవసాయరంగం మొదలుకొని పారిశ్రామికరంగం వరకు అన్నిరంగాలు సంక్షోభంలో కూరుకుపోయాయి. ఈ దశ లో విద్యుత్ చార్జీల పెంపు సరికాదని, ప్రతిపాదనలను తిరస్కరించాలని విద్యుత్ నియంత్రణ మండలికి బీఆర్ఎస్ విజ్ఞాప న పత్రం అందజేసింది. పారిశ్రామికరంగానికి సంబంధించి అన్ని క్యాటగిరీలకు ఒకేరకంగా చార్జీలు వసూలు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అంతేకాదు, ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల నడ్డి విరవాలనే కుట్ర చేస్తున్నది. హైటెన్షన్ (హెచ్‌టీ) వినియోగదారులకు 11 కేవీ కనెక్షన్‌కు వసూలు చేస్తున్నట్టుగానే.. 33 కేవీ, 132 కేవీ కనెక్షన్లకు కూడా చార్జీలు వసూ లు చేయాలనే ప్రతిపాదనలున్నాయి. ప్రస్తుతం పరిశ్రమలకు సంబంధించి 11 కేవీ యూనిట్‌కు రూ.7.65, 33 కేవీకి రూ.7.15, 132 కేవీకి రూ.6.65 చొప్పు న డిస్కంలు వసూలు చేస్తున్నాయి. అయి తే, ఇకపై ఈ మూడు క్యాటగిరీలకు 11 కేవీ మాదిరిగానే యూనిట్‌కు రూ.7.65 చొప్పున వసూలు చేస్తే పరిశ్రమలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. పరిశ్రమలపైనే కాకుండా స్థిర చార్జీల పేరిట గృహ వినియోగదారులపై గుదిబండ మోపాలని కాంగ్రెస్ సర్కార్ చూస్తున్న ది. ఇండ్లల్లో వాడుకునే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు ఫిక్స్ డ్ ఛార్జీ ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తుండగా.. దాన్ని రూ.50కి పెంచాలని డిస్కం లు కోరాయి. అంటే ప్రజలపై ఐదు రెట్ల భారం పడనున్నది. 200 యూనిట్లలోపు వాడే వినియోగదారులకు గృహజ్యోతి పేరి ట ఉచిత కరెంటు ఇస్తామని చెప్పిన కాం గ్రెస్ సర్కారు లబ్ధిదారుల సంఖ్యలో భారీ గా కోత పెట్టింది.రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదనను పదేండ్లలో మూడు రెట్లకు పైగా పెంచింది. విద్యుత్ రంగంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విప్లవాత్మక మార్పు ల కారణంగా రాష్ట్రంలో ఉపాధి అవకాశా లు పెరిగాయి. పారిశ్రామికంగా రాష్ట్రం కొత్త పుంతలు తొక్కింది. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తి డి చేసినా కేసీఆర్ సర్కార్ అంగీకరించలే దు. అయితే, ఈ విషయమై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి తెలపాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ నిలదీసినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొహం చాటేశారు.

### ఢిల్లీ మార్కెట్‌లో చైనీస్ మొబైల్ ఫోన్ జామర్లు.. షాపు ఓనర్ అరెస్ట్

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని మార్కెట్‌లో చైనీస్ మొబైల్ ఫోన్ జామర్లను పోలీసులు గుర్తించారు. (%జప్త్రఅవంవ వీశీఎఅ్రీవ జీుఎవతీం%) భద్రతకు ముప్పు కలిగించే వీటిని అక్రమంగా అమ్మేందుకు ఉంచిన ఆ షాపు యజమానిని అరెస్ట్ చేశారు. పాలికా బజార్‌లోని షాపు యజమాని రవి మాథుర్‌కు ఈ పరికరాలను విక్రయించడానికి లైసెన్స్, తగిన పత్రాలు లేవని పోలీసులు తెలిపారు. అతడ్ని ప్రశ్నించగా ఢిల్లీలోని లజ్‌పత్ రాయ్ మార్కెట్ నుంచి రూ. 25,000 చొప్పున రెండు చైనా తయారీ మొబైల్ ఫోన్ జామర్‌లను కొనుగోలు చేసినట్లు చెప్పారు. వాటిని అధిక ధరకు విక్రయించేందుకు షాపులో ఉంచాడని పోలీసులు వివరించారు. దీని గురించి టెలికమ్యూనికేషన్ విభాగానికి సమాచారం అందించినట్లు తెలిపారు. ఢిల్లీలోని ఇతర మార్కెట్లలో కూడా సోదాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కాగా, మొబైల్ ఫోన్ జామర్లు 50 మీటర్ల వరకు మొబైల్ సిగ్నల్స్‌కు అంతరాయం కలిగిస్తాయి. ఇన్‌కమింగ్, అవుట్‌గోయింగ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, సమీపంలోని అన్ని సెల్యూలర్ యాక్టివిటీస్‌ను నిరోధిస్తాయి. అలాగే ఆ ప్రాంతంలోని అన్ని మొబైల్స్ నెట్‌వర్క్‌ను, యాక్టివ్ కాల్స్‌ను బలవంతంగా డిస్‌కనెక్ట్ చేస్తాయి. దీంతో మొబైల్ ఫోన్లలో 'నో నెట్‌వర్క్' గుర్తు కనిపిస్తుంది. మరోవైపు ఈ జామర్ల వల్ల నేరాలు జరిగిన ప్రాంతాల్లో ఎలాంటి కమ్యూనికేషన్ జరిగిందో అన్నది పోలీసులు ట్రాక్ చేయలేరు. ఈ నేపథ్యంలో భద్రతకు ముప్పు కలిగించే వీటిని అనధికార వ్యక్తులు వినియో గించడం, విక్రయించడాన్ని నిషేధించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిర్దిష్ట లైసెన్స్, పత్రాలు కలిగిన అధీకృత ప్రభుత్వ, రక్షణ శాఖ అధికారులు మాత్రమే మొబైల్ జామర్లు వినియోగించేందుకు అనుమతి ఉంటుంది.

# వైరాగ్యమే సంపద

'ఎప్పుడైతే మనిషి అహంకారమనే కుమారుణ్ని, ధనమనే సోదరుణ్ని, మోహమనే ఇంటిని, ఆశ అనే భార్యను వదలేయగలుగుతాడో అప్పుడే అతడు ముక్తి పొందుతాడు అనడంలో సందేహం లేదు' అని చెబుతుంది మైత్రేయ ఉపనిషత్తు. ముముక్షువైనవాడు పైన చెప్పినవన్నీ వదిలేయగలగాలి. అంటే వాటిపట్ల పూర్తి వైరాగ్యం మనసులో స్థిరపడాలి. అప్పుడే ఆ వ్యక్తికి ముక్తి లభిస్తుంది. ప్రాణాయామ ప్రత్యాహారాది సాధనలన్నీ యోగమార్గం కిందికి వస్తాయి. సంగీత సాహిత్యాది లలిత కళలు రాగమార్గం కిందికి వస్తాయి. రెండిటి లక్ష్యము మోక్షమే అని విస్మరించొద్దు. తులసీదాసు, పోతన మొదలైన కవులు త్యాగరాజు, అన్నమయ్య లాంటి వాగ్గేయకారులు నిరంతరం పరతత్వాన్ని కీర్తించి తరించిన వారే! సంగీత ప్రపంచంలో ధ్రువతారగా పేరుగాంచిన త్యాగరాజుకు ధనంపై ఉన్న వైరాగ్యాన్ని గురించిన ఒక సంఘటనను పరిశీలిద్దాం. ఉపనిషత్తు పేర్కొన్నట్టు ధనమనే సోదరుని ఏ విధంగా వదిలివేయాలో ఆ మహనీయుని జీవితం ద్వారా తెలుసుకోవచ్చు. అలాంటివారికి వైరాగ్యమే సంపద అవుతుంది. ఒకరోజు త్యాగరాజు తంబుర మీటుతూ, చిరుతలు వాయిస్తూ భక్తి గీతాలు ఆలపిస్తూ భిక్షాటనకు బయలుదేరాడు. ఒక బ్రాహ్మణుడు త్యాగరాజు పాత్రలో బియ్యం కుమ్మరించాడు. అప్పుడు నాణేల శబ్దం వినిపించగా త్యాగయ్య కలవరపడ్డాడు. వాటి స్పర్శవల్ల బియ్యం మైలపడ్డాయి అని భావించి.. బియ్యాన్ని నడివీధిలో పారబోశాడు. త్యాగయ్యకు ధనం మీద అంత వైరాగ్యం. తంజావూరు ప్రభువైన శరభోజి మహారాజు అతనికి ఎలాగైనా ధనరాశులు సమర్పించాలని ప్రయత్నించాడు. కానీ, ఫలించలేదు. అదీ ఆ 'నాదబ్రహ్మ' వైరాగ్యం. ధనంపై తీవ్ర వైరాగ్యం ఉంటే గాని మోక్షం సిద్ధించదన్న ఉపనిషత్ వాక్యానికి త్యాగయ్య నిలువెత్తు నిదర్శనం.



ఆధ్యాత్మికం

# రాష్ట్ర ప్రభుత్వం యువజన కమీషన్‌ను ఏర్పాటు చేయాలి

## - ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే రాష్ట్ర అభివృద్ధి
## - ఘనంగా ప్రారంభమైన ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్
## - చాడ వెంకట్ రెడ్డి మాజీ ఏఐవైఎఫ్ నేత, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం యువజన కమీషన్ ను ఏర్పాటు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఏఐవైఎఫ్ నేత, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ గోదావరిఖని లోని శ్రీ మయి హోటల్ రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. వర్క్ షాప్ ప్రారంభ ఉపన్యాసానికి చాడా వెంకట్ రెడ్డి, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వర్క్ షాప్ సందర్భంగా యువజన సంఘ జెండాను మాజీ ఏ ఐ వై ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి శనిగారపు చంద్రశేఖర్ ఎగురవేశారు, తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారుల విప్లవ గేయాలు పోరాట స్ఫూర్తి ని నిలిపాయి. ఈ సందర్భంగా మాజీ ఏఐవైఎఫ్ నేత, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డిలి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్నా దేశ ఆర్థిక స్థితిగతులు ఇప్పటికీ మారలేదని, భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సైతం హరించేలా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారు అన్నారు. అందుకే దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత మత రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నాడని వారు ధ్వజమెత్తారు. దేశంలోని యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా దేశ గతి, ప్రగతి సాధ్యం కాదని వారు ఉద్ఘటించారు. మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు చొప్పున గత పది సంవత్సరాల కాలంలో 20కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నేటికీ కనీసం 20 లక్షల ఉద్యోగాలు సైతం ఇవ్వలేదని, మోడీ మాటలు కేవలం నీటి మూటలేనని వారు విమర్శించారు. దేశంలోని సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా ప్రజల పై ఉంటుందని వారు అన్నారు. అదే విధంగా ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్‌లి మాట్లాడుతూ సిద్ధాంతపరమైన రాజకీయ, శాస్త్రీయ ఆచరణకు వర్క్ షాప్ లు దోహద పడుతుందని వారు అన్నారు. విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధన కోసం నేటి యువత పోరాటాలను నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్,ఏ ఐ వై ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మానస్ కుమార్, మార్కపురి సూర్య, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ లింగం రవి, కునుకుంట్ల శంకర్, యుగంధర్, బిజ్జ శ్రీనివాసులు, రామకృష్ణ, పేరబోయిన మహేందర్, కొండల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లంకి మహేష్, మహేందర్, చిలుకరాజు శ్రీను, సీపీఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నేతలు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్, కె. కనకరాజు, ప్రజా నాట్యమండలి కళాకారులు కన్నెము లక్ష్మీ నారాయణ, ఇనుముల రాజమౌళి, ఎర్రల లెనిన్, ఇజ్జ రాజయ్య, ఆసాల రమలతో పాటు 26జిల్లాల నుండి యువజన సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పురిటి నొప్పులతో తల్లడిల్లుతున్న గర్భిణీ స్త్రీలు...

## - పేరుకే వంద పడకల ఆసుపత్రి, అరకొర సిబ్బంది !
## - కనీస వైద్య సదుపాయాలు లేక , డెలివరీ చేయలేమని చేతులెత్తేసిన వైనం..
## - సకాలంలో స్పందించిన నిండు గర్భిణీ, పసికందు ప్రాణాలను నిలబెట్టిన సబ్బని వెంకట్ సహాయం

**హుజురాబాద్ అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ పట్టణం 13వ వార్డుకు చెందిన దుబాసి వెన్నెల పురిటినొప్పులతో అపస్మారక స్థితిలో డెలివరీ కోసం హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రికి వెళ్తే క్రిటికల్ కేర్ సదుపాయాలు లేవని, తల్లి, బిడ్డ ఆరోగ్యానికి గ్యారంటీ ఇవ్వలేమని సిబ్బంది చెప్తే, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని హన్మకొండ కి మిషన్ హాస్పిటల్ కి అంబులెన్సులో తరలించారు, అక్కడ వారికి ఎవరు తెలియకపోవడంతో స్థానిక నాయకురాలు వేముల పుష్పలత సర్జరీ కోసం రక్తం అవసరం పడడంతో సబ్బని వెంకట్ ను సంప్రదించగా ఆయన రక్త సహాయంతో పాటు, వెంటనే మిషన్ హాస్పిటల్ సూపెరిండేంట్, సిబ్బందితో మాట్లాడి సర్జరీ కి కావాల్సిన ఏర్పాట్లు చేశారు. సర్జరీ సజావుగా జరిగి వెన్నెల పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో ఒక డెలివరీ చేయడానికి కూడా సదుపాయాలు కల్పించలేని నాయకత్వం , రాజకీయం మీద సబ్బని వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### స్వార్థ రాజకీయాలు మానుకోండి .. ప్రజాశ్రేయస్సు, పేద వారి ఆరోగ్యం మీద దృష్టి పెట్టండి - సబ్బని వెంకట్

ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మంచి చేయడానికి అనే భావన రాను రాను కనుమరుగవుతుంది, వ్యక్తిగత కక్ష్యలు, స్వలాభం కోసమే అయితే రాజకీయాలు మానుకుంటే మంచిదని నా అభిప్రాయం. ఈ సృష్టిలోఒక స్త్రీ బిడ్డకు జన్మనివ్వడం అనేది మానవ మనుగడకు అవసరం, అలాంటి సమయంలో వాళ్ళు పడే అవస్థ సమయంలో కనీస సౌకర్యాలు కల్పించడం మనందరి బాధ్యత. స్థానిక రాజకీయనాయకులు కూడా ఎదో ఒక రోజు వచ్చి ఫోటోలకు ఫోజులు ఇచ్చి సోషల్ మీడియా రీల్స్ చేసుకుని కెసిఆర్ గారి పథకాలు రాలేదని, లేదా ఇంకేదో రాలేదని ప్రభుత్వాలను విమర్శించేబదులు , మొదట సదుపాయాలు కల్పించమని మాట్లాడితేనో , లేక పోరాడితేనో రాజకీయంగా కంటే కూడా నాయకులుగా ప్రజల గుండెల్లో నిలుస్తారని హితవు పలికారు. ఈ సమస్య నా దాకా వచ్చింది కాబట్టి , నేను అందుబాటులో ఉన్నాను కాబట్టి సకాలంలో స్పందించి డాక్టర్స్ మాట్లాడి , అవసరమైన రక్తం అరెంజ్ చేసాము కాబట్టి తల్లి, బిడ్డ క్షేమంగా భయపడ్డారు , లేకపోతే వారి పరిస్థితి , వారి కుటుంబసభ్యుల పరిస్థితి ఏంటి అని ఆలోచిస్తేనే బాధగా ఉంది, ఇప్పటికైనా స్థానిక నాయకులు ఆ పార్టీ , ఈ పార్టీ అని కాకుండా పేద ప్రజల ఆరోగ్యం మీద దృష్టి పెడితే బాగుంటుంది.

### వంద పడకల ఆసుపత్రి అని గొప్పలకు పోవడం కాదు కనీసం పదిమంది డాక్టర్లు అయినా నియమించాలి.

100 పడకల ఆసుపత్రి ఉంది అని గొప్పలు పోవడం కాదు , దానిలో ఓ 10 మంది



డాక్టర్లను నియమించండి, నేను మొదటి నుంచి చెప్తూనే ఉన్న ఇప్పటికి నియోజకవర్గంలోని ఏ ఆసుపత్రిలో కూడా ఒక గుండె వైద్య నిపుణుడు లేడు, ఈ కారణంతో గత కొన్ని నెలలుగా చాలా మంది మృత్యువాత పడ్డా ఎవరికీ చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం బాధాకరం. హుజురాబాద్ కు సంబంధించిన శాసన సభ్యులు అసెంబ్లీలో సమస్యల మీద మాట్లాడితేనే , ఇతర నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయి.

# కోదండరాం సదస్సును విజయవంతం చేయండి

## - టీజేఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ముక్కెర రాజు



**హుజురాబాద్ అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** నవంబర్ 3న, హుజురాబాద్ సిటీ సెంట్రల్ లో జరిగే 'పౌర సమాజంతో కోదండరాం మాటా ముచ్చట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ గా నియామకమై మొదటిసారిగా హుజురాబాద్ పట్టణానికి వస్తున్న సందర్భంగా టీజేఎస్, పౌర, ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పౌర సమాజం తో కోదండరాం మాటా ముచ్చట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ఉద్యమ కారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ముక్కెర రాజు, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు ఈశ్వర్ రెడ్డి,వేల్పుల రత్నం, మార్త రవీందర్, భీమోజు సదానందం, కొత్తూరి రమేష్, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, సొల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ.




**ముత్తారం.అక్టోబర్.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రానికి చెందిన బత్తుల రాము-కీర్తనల కూతురు శ్రీమాన్య నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా,మాజీ వార్డు సభ్యులు లక్కం ప్రభాకర్,ఆకోజ్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు



**హుజురాబాద్ అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు పది లక్షల విలువ చేసే ఎల్.ఒ.సీ లను,సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు,వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొంది ఆర్థిక భారం భరించలేక ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ భాధ్యతగా అండగా ఉంటుందని అన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం,పార్టీ ఇన్చార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్





**ముత్తారం.అక్టోబర్.27.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని బత్తుల రాము-కీర్తనల కూతురు శ్రీమాన్య నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన చల్ల సమ్మయ్యను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, అత్తే చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు, పీఎసీఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప,గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఆ రోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల:** నెల 31వ తేదిన తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం సందర్భంగా స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఇందుకు సంబంధించి 30వ తేది బుధవారం తిరుమలలో సిఫార్సు లేఖలు స్వీకరించబడవని వెల్లడించింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. నవంబరులో తిరుమలలో విశేష పర్వదినాలు ఇవే.. తిరుమలలో నవంబరు నెలలో జరుగనున్న విశేష పర్వదినాల వివరాలు ఇలా ఉన్నాయి. నవంబరు 1న కేదారగౌరీ వ్రతం, నవంబరు 3న భగినీహస్త భోజనం, శ్రీ తిరుమలనంబి శాత్తుమొర నవంబరు 5న నాగుల చవితి, పెద్ద శేష వాహనం. నవంబరు 6న శ్రీ మనవాళ మహామునుల శాత్తుమొర, నవంబరు 8న వార్షిక పుష్పయాగానికి అంకురార్పణ, నవంబరు 9న శ్రీ వారి పుష్పయాగం, అత్రి మహర్షి వర్ష తిరునక్షత్రం, పిళ్లైలోకాచార్య వర్ష తిరు నక్షత్రం, పోయిగైయాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, పూదత్తాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, వేదాంత దేశికుల శాత్తుమొర 10న పేయాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, నవంబరు 11న శ్రీ యాజ్ఞవల్క్య జయంతి, నవంబరు 12న ప్రబోధన ఏకాదశి నవంబరు 13న కైశిక ద్వాదశి ఆస్థానం, చాతుర్మాస్య వ్రత సమాప్తి నవంబరు 15న కార్తీక పౌర్ణమి 28న ధన్వంతరి జయంతి 29న మాస శివరాత్రి.

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే..

## - మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు



**జమ్మికుంట అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** రానున్న రోజుల్లో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర నాయకులు నేరెళ్ల ఆంజనేయులు అన్నారు. ఈరోజు జమ్మికుంట పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అనేక రకాల హామీలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆంజనేయులు మండిపడ్డారు. అనతికాలంలోనే ప్రజల చేత చీత్కరించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని మాజీ మంత్రి ఆంజనేయులు చురకంటించారు. గతంలో పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, అధోగతి పాలు చేసిందని, మాజీ మంత్రి దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని జోస్యం చెప్పారు. తెలంగాణలో బిజెపికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని దానికి అనుగుణంగా బిజెపి కార్యకర్తలు పనిచేసి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేపించాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. జమ్మికుంట పట్టణంలో పెద్ద ఎత్తున బీజేపీ సభ్యత్వం చేపించిన పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మరియు పట్టణ కమిటీని ఆంజనేయులు అభినందించారు. మాజీ మంత్రి వెంట, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి ఠాగూర్ రాజేష్ అప్పం మధు యాదవ్ మోడం రాజు బూరుగుపల్లి రామ్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి సెల్యూట్, ఉద్యోగులకు అభివందనాలు

## - ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్








**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో విస్తరిస్తూ.. రాష్ట్ర ప్రజలకు ఉపాధిగా, నిలుస్తున్న సింగరేణికి సెల్యూట్, ఉద్యోగులకు అభివందనాలు అని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ అన్నారు. ఆదివారం సాయంత్రం రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ.1 ప్రాజెక్టు స్వర్ణోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. నేడు రాష్ట్రంలో విద్యుత్, వ్యవసాయం, తదితర నిత్యావసరాలను ముఖ్యమైనది బొగ్గు నందిస్తున్న సింగరేణి సంస్థ ఎంతో గొప్పదని, అందులోనుండి అవసరానికి అనుగుణంగా బొగ్గు ను అందిస్తున్న సింగరేణి కార్మికులను అన్ని రకాల వసతులు సమకూర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందు నిలుస్తుందని పేర్కొన్నారు. ఇదే ప్రాజెక్టు భవిష్యత్తులో వజ్రోత్సవాలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సింగరేణి సీఎండి ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగానే మరో 1000 క్వార్టర్లు నిర్మించేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. అందుకు అవసరమగు స్థలాన్ని పరిశీలిస్తుందని, ఇక పలు ప్రాంతాలనుండి ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించేందుకు హైదారాబాద్, కొత్తగూడెం కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా, వాట్సాప్ ద్వారా సమస్యను తన దృష్టికి తెచ్చినట్లైతే వాటి పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందని, త్వరలో గ్రీవెన్స్ కార్యక్రమాలతో మేమే మీముందు ఉంటామని అన్నారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తున్న సంస్థ ఉద్యోగులు అభినందనీయులు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు రాజ్ కుమార్, జనక్ ప్రసాద్, సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్లు ఎన్.సుధాకర్ రావు, లలిత్ కూమార్, ఎల్.వి.సూర్యనారాయణ, వేంకటేశ్వర్లు, ప్రాజక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఇతర అధికారులు, స్థానిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీపీగెట్ తుది విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ వచ్చేసింది..

**హైదరాబాద్, అక్టోబర్ 27:** తెలంగాణ సీపీగెట్ 2024 తుది విడత కౌన్సెలింగ్ ప్రక్రియ రేపట్నుంచి (అక్టోబర్ 28) ప్రారంభం కానుంది. ఈ మేకు ఉన్నత విద్యా మండలి ప్రకటన విడుదల చేసింది.

తుది విడత కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ నవంబర్ 1వ తేదీ వరకు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. అలాగే ధ్రువపత్రాల పరిశీలన కూడా నవంబర్ 1వ తేదీనే ఉంటుంది. నవంబర్ 1వ తేదీ నుంచి 4 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. నవంబర్ 4వ తేదీన వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేసుకోవచ్చు. ఇక తుది విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ నవంబర్ 8న ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు నవంబర్ 12వ తేదీలోపు ఆయా కాలేజీల్లో స్వయంగా వెళ్లి రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఉస్మానియా, తెలంగాణ, కాకతీయ, శాతవాహన, పాలమూరు, మహాత్మాగాంధీ, మహిళా యూనివర్సిటీలతోపాటు జేఎన్‌టీయూహెచ్ పరిధిలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీగెట్ ర్యాంకు ఆధారంగా అడ్మిషన్లు కల్పిస్తాయనే సంగతి తెలిసిందే. తెలంగాణ సీపీగెట్ 2024 తుది విడత కౌన్సెలింగ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి. నవంబర్ 1 నుంచి ఎంఈడీ ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రారంభం..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీచర్ ట్రైనింగ్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ అయ్యింది. అక్టోబర్ 28వ తేదీ నుంచి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. నవంబర్ 1వ తేదీతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల గడువు పూర్తవుతుంది. నవంబర్ 1 నుంచి 4వ తేదీలోపు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. నవంబర్ 4వ తేదీన వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేసుకోవచ్చు. నవంబర్ 8వ తేదీ సీట్లు కేటాయింపు ఉంటుంది. ఇక ఈ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు నవంబర్ 12వ తేదీలోగా సీట్లు పొందిన కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. కొత్తగా ఎంపికైన 870 టీచర్‌లకు పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ఉత్తర్వులు.. కారణం ఇదే

తెలంగాణ రాష్ట్రంలో అవసరం లేని చోట ఉన్న టీచర్ పోస్టులను తొలగించి అవసరమున్న చోటకు మార్చేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి శనివారం (అక్టోబరు 26) ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్రంలో పలు




పాఠశాలలను ఉన్నతీకరించిన సంగతి తెలిసిందే. అంటే ప్రాథమిక నుంచి ప్రాథమికోన్నత, ప్రాథమికోన్నత నుంచి ఉన్నత పాఠశాలలుగా విద్యాశాఖ రూపకల్పన చేసింది. అలాంటి చోట్ల విద్యార్థులు ఎక్కువగా ఉన్నప్పటికీ టీచర్లను కేటాయించాలంటే పోస్టులు లేవు. అలాంటి స్కూళ్లను దృష్టిలో ఉంచుకొని ఇటీవల డీఎస్సీ 2024లో కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లు కేటాయించారు. ఈ నేపథ్యంలో డీఈవోలు సమర్పించిన జాబితా మేరకు మొత్తం 870 ఉపాధ్యాయులను పాఠశాలలకు మారుస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆస్తి కోసం ప్రియుడితో కలిసి భార్య ఘాతుకం..

## భర్తకు ఆహారంలో స్లో పాయిజన్ ఇచ్చి హత్య!



**ఉడుపి, అక్టోబర్ 27:** ప్రియుడి మోజులో పడి ఓ భార్య కట్టుకున్న భర్తను కడతేర్చింది. అదీ కూడా పక్కా ప్లాన్‌తో చేసింది. రోజూ భోజనంలో స్లోపాయిజన్ కలిపి ఇచ్చేది. రోజురోజుకీ ఇలా శరీరం మొత్తం విషమయం అవడంతో ఆ భర్త కన్నుమూశాడు. ఇలా భర్తను అడ్డు తొలగిస్తే.. అతడి ఆస్తిని కాజేసి, ప్రియుడితో సంతోషంగా ఉండొచ్చని సదరు భార్య ప్లాన్ వేసింది. కానీ చివరకు పోలీసులకు చిక్కడంతో మొత్తం కథ అడ్డం తిరిగింది. ఈ ఘటన హైదరాబాద్‌లో వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే.. కర్కాల హిర్గానాకు చెందిన ప్రతిమ (36), బాలకృష్ణ(44) దంపతులు. ప్రతిమ స్థానికంగా బ్యూటీ పార్లర్ నడిపేది. అయితే ఆమెకు దిలీప్ హెగ్డే (28) అనే మరో యువకుడితో ఇటీవల పరిచయం ఏర్పడింది. వీరి పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. వీరిద్దరూ కలిసి బాలకృష్ణ అడ్డు తొలగిస్తే అతడి ఆస్తి మొత్తం వీరి చేతికి వస్తుందని అనుకున్నారు. అంతే.. అతడిని చంపేందుకు ప్లాన్ వేశారు. ప్లాన్ ప్రకారం.. ప్రతిమ భర్త బాలకృష్ణకు రోజూ ఆహారంలో పారామౌర్ అనే స్లో పాయిజన్ కలిపి ఇచ్చేంది. దీంతో అతడి ఆరోగ్యం రోజురోజుకీ సన్నగిల్ల సాగింది. ఈ క్రమంలో బాలకృష్ణ గత 25 రోజులుగా జ్వరం, వాంతులతో బాధపడసాగాడు. తీవ్ర అనారోగ్యానికి గురైన అతడిని కర్కాలలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడ వైద్యులు అతను జాండిస్‌తో బాధపడుతున్నాడని కుటుంబ సభ్యులకు తెలిపారు. అనంతరం మణిపాల్, మంగళూరు, బెంగళూరులోని ఆసుపత్రులకు తరలించారు. బాలకృష్ణ కోలుకునే సూచనలు కనిపించకపోవడంతో ఆయన పరిస్థితి విషమంగా మారింది. ఆయుర్వేద చికిత్స ప్రారంభించేందుకు అక్టోబరు 19 రాత్రి అజేకర్‌లోని ఇంటికి తీసుకెళ్లారు. మరుసటి రోజే హత్యకు గురైనట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో అక్టోబరు 20న ప్రతిమ, దిలీప్‌లు ఆహారంలో బాలకృష్ణకు విషపదార్థాలు కలిపి ఇచ్చారు. అనంతరం అతడి గొంతు నులిమి హత్య చేశారు. తన భర్త హఠాన్మరణం చెందాడని ప్రతిమ అందరినీ నమ్మించింది. అనంతరం అక్కడికి చేరుకున్న ప్రతిమ అన్నయ్య, ఇతర బంధువులు బాలకృష్ణ ముఖం, మెడపై గాయాలు ఉండటం గమనించారు. ఆ గాయాలు వాటర్ బాటిల్ల వల్ల తగిలాయని చెప్పింది. కానీ సందీప్ మాత్రం అనుమానంతో ఆరా తీయగా మొత్తం ప్లాన్ బయటపడింది. సందీప్ మాత్రం ఆమె చెప్పే కథను నమ్మలేదు. ప్రతిమకు రీల్స్ చేసి వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసే అలవాటు ఉంది. ఆ రీల్స్‌లో తరచూ ఆమెతో దిలీప్ కనిపించేవాడు. బాలకృష్ణ మృతిపై అనుమానంతో ప్రతిమ అన్నయ్య సందీప్ అసలేం జరిగిందని గట్టిగా అడగటంతో అసలు విషయం చెప్పింది.. అక్టోబర్ 20వ తేదీ అర్ధరాత్రి 1.30 గంటలకు తన భర్తను దిలీప్‌తో కలిసి హత్య చేశామని.. అంతకు ముందు దిలీప్ సూచనల మేరకు ప్రతిమ తన భర్తను నెమ్మదిగా చంపేస్తుందని ఆహారంలో స్లో పాయిజన్ కలిపి భర్తకు ఇచ్చిందని ప్రతిమ వెల్లడించింది. అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో దిలీప్‌కు ఫోన్ చేసి, అతడిని పిలిపించి బాలకృష్ణ గొంతు నులిమి చంపేసినట్లు తెలిపింది. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో బంధువులకు ఫోన్ చేసి, తన భర్త మరణించాడని చెప్పి అందరినీ నమ్మించినట్లు తెలిపింది. ప్రతిమ నేరం అంగీకరించడంతో అదంతా రికార్డు చేసి, పోలీసులకు అందించాడు సందీప్. తన చెల్లెలె ప్రతిమతోపాటు ఆమె ప్రియుడిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు నిందితులు ఇద్దరినీ అరెస్ట్ చేశారు. దిలీప్ మొబైల్ ఫోన్, స్కూటర్, కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దిలీప్ విషాన్ని కొనుగోలు చేసిన దుకాణం నుండి అదనపు సమాచారాన్ని సేకరించారు. మరణానికి గల కారణాలను నిర్ధారించేందుకు బాలకృష్ణ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# పెట్రోల్ బంకులో లైటర్ వెలిగించిన ఆకతాయిలు.. ఆ తర్వాత ఏం జరిగిందంటే!



**నాచారం, అక్టోబర్ 27:** మద్యం మత్తులో ఉన్న ఇద్దరు ఆకతాయిలు పెట్రోల్ బంకులో హల్‌చల్ చేశారు. వాహనదారులు తమ వాహనాలకు పెట్రోల్ కొట్టించుకుంటూ ఉండగా తన వద్ద ఉన్న లైటర్‌ను వెలిగించాడు. దీంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అప్రమత్తమైన పెట్రోల్ బంక్ నిర్వాహకులు మంటలను ఆర్పడంతో ప్రమాదం తప్పింది. లేదంటే ఊహకందని విధ్వంసం చోటు చేసుకునేంది. ఈ షాకింగ్ ఘటన నాచారంలో శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజే వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్‌లోని నాచారం పీఎస్ పరిధిలో పెట్రోల్ బంకులో పెను ప్రమాదం తప్పింది. మల్లాపూర్‌లో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో ద్విచక్ర వాహనానికి పెట్రోల్ పోస్తుండగా మద్యం మత్తులో ఉన్న ఇద్దరు ఆకతాయిలు పెట్రోల్ బంకు వద్దకు వచ్చారు. వీరిద్దరూ దేరింగ్‌కు సంబంధించి బెట్ట కాశారు. అరుణ్ వద్ద లైటర్ ఉండటంతో చిరన్‌ని వెలిగిస్తావా అని అడిగాడు. నీకు దమ్ముంటే వెలిగించు చూద్దాం.. అని రెచ్చగొట్టాడు. దీంతో రెచ్చిపోయిన చిరన్ లైటర్‌ను వెలిగించాడు. దీంతో పక్కనే పెట్రోల్ నింపుతున్న వాహనంలో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన బంకు సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. మంటలు చెలరేగిన సమయంలో అక్కడ ఓ మహిళ, మరో చిన్నారితో సహా పలువురు వ్యక్తులు ఉన్నారు. దీనిపై సమాచారం అందుకున్న నాచారం పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సబ్-ఇన్‌స్పెక్టర్ %ాఖ% మైబెల్లీ సియాసట్ కామ్ నిందితులు చిరన్, అరుణ్ ఇద్దరినీ అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిద్దరూ బీహార్‌కు చెందిన వారుగా తెలిపారు. గంజాయి మత్తులో ఉన్న యువకులు నిప్పు పెట్టినట్లు తెలుస్తోంది.

# లెదర్ పార్కులపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న చూపు..

## - డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రేగుంట సునీల్ మాదిగ



**జమ్మికుంట అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** గత పదేండ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో లెదర్ పార్కులపై చిన్నచూపు చూసిందని.. పూర్తిగా మాదిగల పట్ల వివక్ష చూపిందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మరియు రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ అన్నారు. ఆదివారంనాడు కరీంనగర్ జిల్లా జమ్మికుంట లెదర్ పార్కు ను సందర్శించిన సందర్భంగా స్థానిక లెదర్ పార్కు కమిటి నాయకులతో కలసి వారు మీడియా తో మాట్లాడారు.కేసీఆర్ బి ఆర్ ఎస్ పాలనలో వెనుకబడిన మాదిగలు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మాదిగల బ్రతుకులు బాగుపడతాయని ఆశపడ్డారు. అందుకోసం కాంగ్రెస్ పార్టీ గెలుపులో మాదిగలు క్రియాశీలకంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను ఆదుకుంటారని, లెదర్ పార్కులను ప్రారంబిస్తారనే ఆశ, నమ్మకం మాలో ఉన్నది. దానిని నిలబెట్టుకునే విదంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఇప్పటికే లిడ్ క్యాప్ ఆద్వర్యంలో శిక్షణ ప్రారంభమైంది, అక్కడ లెదర్ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించారు. ఇక్కడ కూడా లెదర్ కార్పొరేషన్ కు వెంటనే చైర్మన్ ను నియమించాలని, స్టేషన్ ఘన్పూర్ మెగా లెదర్ పార్కు చేస్తూ అన్ని జిల్లాల్లో ఉన్న లెదర్ పార్కులను అనుసంధానం చేసి ప్రారంబించాలని కోరుతున్నాము. గతంలో ట్రైనింగ్ తీసుకున్న వారిని లెదర్ పార్కులో ఉద్యోగాలు కల్పించి, కొత్తగా ట్రైనింగ్ చేసేవారికి శిక్షకులుగా (ఇన్స్ ట్రక్టర్) నియమించాలని కొరారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా టీమ్ కవ్వంపల్లి రవి మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు అందె భవాని రెడ్డి మహిళా ఇంచార్జ్ మాట్ల రమేష్ మాదిగ జిల్లా అధ్యక్షులు ఎల్కపల్లి రాజెందర్ రాష్ట్ర నాయకులు కుడెల్లి ప్రవీణ్ మాదిగ రాష్ట్ర నాయకులు శనిగారం కవిత మహిళా కన్వీనర్ గుల్లి రామన్న నాయకులు, లెదర్ పార్కు కమిటి సభ్యులు మోతె స్వామి అధ్యక్షులు మారపెల్లి పోశెట్టి ఉపాధ్యక్షులు శనిగారపు సంపత్ ప్రధాన కార్యదర్శి శనిగారపు రమేష్ ఆర్గనైజర్ ఇమ్మిడి రాజు సబ్ ఆర్గనైజర్ రాచపల్లి మానేష్ కోశాధికారి నాయకులు కొమురయ్య, మోరె రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఆపరేటర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పల్లికొండ సంతోష్ కుమార్ ఎన్నిక



**ఎండపల్లి, అక్టోబర్ 27(ది క్రైమ్ న్యూస్):** పంచాయతీ ఆపరేటర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సందీప్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ అధ్యక్షులుగా పల్లికొండ సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా డి.రమేష్ లను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు ఎన్.వెంకటరమణ, ఎస్. మౌనిక, కోశాధికారిగా అరుణ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా టి.సతీష్, ఎల్. మధు, బి. సంతోష్ లను ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులుగా రాంప్రసాద్, శివ లాల్, వేణు, రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా అధ్యక్షులు పల్లికొండ సంతోష్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలు గ్రామాలలో మండలాలలో ఆన్లైన్ సేవలు, ఇతర పనులలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల పాత్ర కీలకమని అన్నారు. ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన తోటి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి రాజ శేఖర్, బండమీద జనార్దన్‌తో పాటు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- 10 ఏండ్లు గడిచిన తీరని ప్రజల కష్టాలు మన ప్రభుత్వం హాయంలో తీరుతున్నాయి
- పెద్దపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని 13,14 వార్డుల్లో రూ. 67.58 లక్షల టియుఎఫ్ఐడిసి నిధులతో చేపడుతున్న బీటీ, సీసీ రోడ్ల పనులు, సీసీ మురికి కాలువలు నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ నియోజర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పనులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రజలకు అభయమిచ్చారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో వడ్డీలు కడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్ దే అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజాదరణ ఓర్వలేక ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీ ఆర్ ఎస్ నేతలు జన్వాడ ఫాం హౌస్ రేవ్ పార్టీపై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన బీ ఆర్ ఎస్ నేతలు జైలుకెళ్ళక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేదర సంఘానికి 20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన పాడి ఉదయా నందన్ రెడ్డి



**వీణవంక అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** వీణవంక మండల కేంద్రానికి చెందిన మధిర వెంకటేష్, వీణవంక మేదర సంఘం అధ్యక్షులు కుచనపెల్లి రాజు మరియు కుల పెద్దల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మేదర సంఘ ఆధ్వర్యంలో మేదర కులస్తులు నిర్వహించుకునే వినాయకుని నవరాత్రుల ఉత్సవాలు మరియు దేవి నవరాత్రులు అలాగే ఆడపడుచులు ఆడుకునే బతుకమ్మ పండుగలకు తమకు సౌండ్ బాక్స్ లకి ఆర్థిక సహాయం కావాలని పాడి ఉదయ్ నందన్ రెడ్డి మేదర కులస్తులు అడిగినారు, తక్షణమే స్పందించి వారి అనుచరులచే 2,0000/- ఇరువై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మేదర కులస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మేదర కుల సంఘం జిల్లా కార్యదర్శి కుచనపెల్లి గణేష్ మాట్లాడుతూ గతంలో మా పంట పొలాలల్లో వెలసిన శ్రీ నరసింహస్వామి గుడి నిర్మాణానికి గతంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి గారు 5000/- ఐదువేల రూపాయలను విరాళంగా అందజేశారని మా మేదర కులస్తులకు సంబంధించిన ప్రతి కార్యక్రమంలో మాకు చేదోడు వాదోడుగా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.పాడి ఉదయ్ నందన్ రెడ్డి మేదర కులస్తులు అందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీణవంకమాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, వీణవంక మేదర సంఘం అధ్యక్షులు కూచిన పెల్లి రాజు, అమృత ప్రభాకర్, సమిండ్ల ప్రకాష్, కూచిన పెల్లి గణేష్, కుమారస్వామి, సాంబయ్య, రాజమౌళి, సారయ్య, మల్లయ్య, రాములు,శనిగరపు రమేష్, మల్లయ్య,దసారపు లోకేష్, అశోక్, వంశీ, సంతోష్, తాళ్లపల్లి కుమారస్వామి, తొట్ల రాకేష్, చందు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండల రెడ్డి జేఏసీ కమిటీ నూతన ఎన్నిక



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో జిల్లా రెడ్డి జేఏసి ఆధ్వర్యంలో మండల రెడ్డి జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చెన్నాడి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా పెండ్యాల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎల్లాల సదానంద రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బద్దం వెంకట్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలుగా ఎల్లాల స్వరూప రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ..... రెడ్డి కులస్తుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ రెడ్డి సామాజిక వర్గంలోని పేదవారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ అధ్యక్షులు పెండ్యాల రాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు జున్నుతుల రాజారెడ్డి, ఉమ్మడి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏనుగు చుక్కారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారం జగన్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కుల చట్టం 2016ని పగడ్బందీగా అమలు చేయాలి

## - వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగం దివ్యాంగులకు కల్పించిన దివ్యాంగుల హక్కుల చట్టం -2016 లో పేర్కొన్న హక్కులను పగడ్బందీగా అమలు పరచాలని బహుజన అభ్యుదయ సేవా సమితి అనుబంధ సంస్థ వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం కోరారు. ఆర్ పి డబ్ల్యూ డి యాక్ట్ -2016 ప్రకారం2019 నాటికి ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు డిసైబుల్డ్ ఫ్రెండ్లీ గా మారిపోవాలని భారత ప్రభుత్వం సూచించింది అనగా ప్రతి ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో ర్యాంప్ లు, మరుగుదొడ్లు, ఆఫీస్ చైర్స్, వీల్ చైర్స్ మొదలగు సదుపాయాలలు ఆ కార్యాలయాలకు వచ్చే దివ్యాంగులకు కల్పించాలని చట్టం చెబుతుంది. కానీ ఇప్పటి వరకు కొన్ని కార్యాలయాల్లో ఈ సదుపాయాలు లేకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని, రవాణా సౌకర్యాలలో భాగంగా బస్సులలో, రైళ్లలో దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చొనే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, 6 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన దివ్యాంగులకు ప్రయివేట్ విద్యా సంస్థలలో కూడా ఉచిత విద్యను అందించాలని , విద్యా, ఉపాధి, శిక్షణ మొదలగు వాటిని చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని,దివ్యంగుల హక్కులు, చట్టాలు మరియు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వం పై ఉన్నదని గుర్తు చేసారు. దివ్యాంగుల హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు బాధితులకు అండగా ఉండి దివ్యాంగులకు సత్వర న్యాయం అందించాలని కోరారు. ఆయా సంక్షేమ పథకాలకు మరియు దివ్యాంగ వాహనాలకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు సంవత్సరాలు గడుస్తున్నా వారికి ఎటువంటి సమాచారం అందించకుండా సంబంధిత అధికారులు దివ్యాంగులని ఆఫీస్ ల చుట్టూ తిప్పుకుంటున్నారని వాపోయారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, మోటరైజ్డ్ వాహనాలు, ట్రై సైకిల్స్, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళు, నియోజకవర్గ కేంద్రాలలో వికలాంగులకు స్థలాలు కేటాయించి వికలాంగుల కాలనీలు ఏర్పాటు చేయాలని ఆదూరి ఆనందం డిమాండ్ చేశారు.

# వారానికో బాతు గుడ్డు తినండి..!
## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు



బాతు గుడ్లు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కోడి గుడ్లకు రుచికరమైన, పోషకమైన ప్రత్యామ్నాయం బాతుగుడ్లు. వాటిలో ప్రోటీన్, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అదనంగా బాతు గుడ్లు, కోడి గుడ్ల కంటే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల సాంద్రతను కలిగి ఉంటాయి. ఇవి గుండె, మెదడుకు మేలు చేస్తాయి. బాతు గుడ్లు కొంతమందికి సులభంగా జీర్ణమవుతాయి. మీ ఆహారంలో బాతు గుడ్లను చేర్చుకోవడం వల్ల మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. కోడి గుడ్ల కంటే రెట్టింపు ప్రయోజనం బాతు గుడ్లు వల్ల



కలుగుతుంది. బాతు గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా చాలా ఎక్కువ. మన గుండె, మెదడు, జ్ఞాపకశక్తికి ఈ ప్రయోజనాలన్నీ చాలా మంచివి. బాతు గుడ్లు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. ఇది బరువు నిర్వహణ, కండరాల పెరుగుదల, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. బాతు గుడ్లు చాలా తేలికగా జీర్ణమవుతాయి. కోడి గుడ్ల కంటే బాతు గుడ్లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయని, పరిమాణం పరంగా మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. వారానికి ఒకసారి బాతు గుడ్డు మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. బాతు గుడ్లలో యాంటీఆక్సిడెంట్ చర్యలో గణనీయమైన పెరుగుదల గమనించబడింది. బాతు గుడ్లలో ఉండే కెరోటినాయిడ్స్, అమినో యాసిడ్స్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ నివారణకు బాతు గుడ్లను ముఖ్యమైన ఆహారంగా తీసుకోవచ్చు. కోడి గుడ్ల కంటే డీసాల్టెడ్ బాతు గుడ్డులోని తెల్లసొన మంచి కాల్షియం శోషణను కలిగి ఉంటుంది. బరువు నియంత్రణతో పాటు, బాతు గుడ్లు కండరాల ఆరోగ్యానికి, బలానికి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాతు గుడ్లు కండరాల బలాన్ని పెంచుతుంది. కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

## ఎండు ద్రాక్ష నీరు ఇలా తాగారంటే.. కేవలం 10 రోజుల్లోనే ఆ సమస్యలన్నీ పరార్..!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, వాకింగ్, హెల్దీ డైట్, జిమ్ ఇలా చాలానే ట్రై చేస్తున్నారు. అయితే కొన్ని రకాల సింపుల్ చిట్కాలతో కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎండు ద్రాక్ష వాటర్ ఎంతగానో సహకరిస్తుంది. ప్రతిరోజూ ఎండు ద్రాక్ష నీరు తాగుతూ, మంచి డైట్ మెయిన్ టైన్ చేస్తూ.. వ్యాయామం చేస్తే మీకు కేవలం 10 రోజుల్లోనే రిజల్ట్ కనిపిస్తుంది. ఇలాంటి వాటర్ తాగడం వల్ల మీ బాడీ కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. మరి ఇంకా ఎండు ద్రాక్ష నీటిని తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. బాడీని డిటాక్సిఫికేషన్ చేస్తుంది: ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరం డీటాక్స్‌ఫై అవుతుంది. రోజు వారీ జీవితంలో మనకు తెలియకుండానే కాలుష్యం, తినే ఆహారం ఇలా రకరకాల కారణాల వల్ల శరీరంలో మలినాలు అనేవి చేరతాయి. కాబట్టి ఎండు ద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. శరీరం ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి కూడా లభిస్తుంది. నిద్ర లేమి సమస్యలను దూరం చేస్తుంది: బరువు పెరిగేందుకు నిద్ర లేమి సమస్యలు కూడా ఒక కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోతే.. తిన్నది అరగక.. పొట్టలో కొవ్వు అనేది నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా గ్యాస్ అసిడిటీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి మీరు ఎండు ద్రాక్ష నీటిని తాగితే నిద్ర లేమి సమస్యల్ని దూరం చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: ఎండు ద్రాక్ష నీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటివి లభ్యమవుతాయి. ఇవి శరీరంలోని ద్రవాల స్థాయిల్ని కంట్రోల్‌లో ఉంచుతుంది. చెమట వల్ల కోల్పోయిన శక్తి ఈ నీళ్ల వల్ల తిరిగి వస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు, కండరాల తీరును సరి చేస్తుంది. గట్ హెల్త్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల గట్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. శరీరంలో నుంచి మలినాలన్నీ బయటకు పంపుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. వెయిట్ లాస్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల తక్కువ రోజుల్లోనే బరువు తగ్గుతారు. ఎండు ద్రాక్ష నీటిలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. గోరు వెచ్చటి నీటిలో 3 లేదా 4 ఎండు ద్రాక్షను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం లేవగానే ఆ నీటిని తాగి ఎండుద్రాక్ష తినాలి.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**జమ్మికుంట అక్టోబర్ 27 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పోలీసులు పెట్రోలింగ్‌లో భాగంగా జమ్మికుంట బొమ్మల గుడి దగ్గరకు ఉదయం 5:30 గంటలకు చేరుకోగా ఏపీ 15 బి ఎన్ 8028 నెంబర్ గల ట్రాక్టర్ విలాసాగర్ నుండి జమ్మికుంట వైపునకు వస్తుండగా ట్రాక్టర్ లను ఆపి తనిఖీ చేయగా అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న విలాసాగర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సిరిసేటి నరేష్ అను అతనిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు.

## తీవ్ర అస్వస్థకు గురైన కేజీబీవీ విద్యార్థినిలు



**ముత్తారం.అక్టోబర్.27.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థినిలు ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా తీవ్ర అస్వస్థకు గురయ్యారు. సాయంత్రం వేళ దాదాపు 40 మందికి పైగా విద్యార్థినిలకు విపరీతమైన దగ్గు,చేతులు లాగడం వంటి వాటితో అస్వస్థకు గురయ్యారు.కాగా విద్యార్థినిలను పెద్దపెల్లి ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. పాఠశాల ప్రాంగణం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలని ఇంటికి పంపించాలని ఆందోళనకి దిగారు. పాఠశాలను ముత్తారం ఎస్సై గోపతి నరేష్ సందర్శించి విద్యార్థుల అస్వస్థకు గల కారణాలను తెలుసుకుంటున్నారు.విద్యార్థినిల అస్వస్థకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఏమవుతుందో తెలుసా..? నమ్మలేని లాభాలు..

ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్దకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

## వయసు పెరిగినా యవ్వనంగా కనిపించాలంటే.. ఈ పండ్లు తినండి! ఏంజెల్స్‌లా మెరిసిపోతారు

ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ యవ్వనంగా, అందంగా కనిపించాలని కోరుకుంటారు. దీని కోసం అనేక రకాల చికిత్సలు కూడా తీసుకుంటూ ఉంటారు. బ్యూటీ పార్లర్లలలో రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. కానీ ప్రతీసారి ఆశించిన ఫలితాలు అందకపోవచ్చు. నిజానికి, చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొన్ని ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి. అలాగే చెడు జీవనశైలి కారణంగా కూడా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఏది ఏమైనప్పటికీ, వేసవి కాలంలో సూర్యుని కిరణాల కారణంగా చర్మం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల అతి చిన్న వయసులోనే వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖంపై, ముడతలు, మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. బెర్రీ పండ్లు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు బెర్రీలలో పుష్కలంగా లభిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ తినడం వల్ల చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలో వేగవంతమైన మార్పులను నెమ్మదించేలా చేస్తాయి. దీనితో పాటు బెర్రీలు ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో కూడా సహాయపడతాయి. డ్రై ఫ్రూట్స్ బాదం, వాల్‌నట్, జీడిపప్పు, వాల్‌నట్, గుమ్మడికాయ గింజలు వంటి డ్రై ఫ్రూట్స్ చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చర్మానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్ రోజూ తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్-ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా చర్మానికి అందుతాయి. కొవ్వు చేప నాన్ వెజ్ ఫుడ్ ఇష్టపడే వారు చర్మాన్ని కాపాడుకోవడానికి ఫ్యాటీ ఫిష్ ను తమ డైట్ లో చేర్చుకోవచ్చు. చర్మంపై కనిపించే వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొవ్వు



చేపలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటితోపాటు గ్రీన్ టీ ద్వారా కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి.

## అధిక రక్తపోటు ఎంత ప్రమాదమో తెలుసా? నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదంటున్న నిపుణులు




హైపర్ టెన్షన్ కూడా ఓ విధమైన సైలెంట్ కిల్లర్. అధిక రక్తపోటు ప్రాణాలను నెమ్మదిగా హరిస్తుంది. మీకూ అధిక రక్తపోటు సమస్య ఉంటే ప్రతిరోజూ తప్పకుండా మెడిసిన్ తీసుకోవాలి. అధిక రక్తపోటు వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. అసలు అధిక రక్తపోటు ఎందుకు దాడి చేస్తుంది? ఈ సమస్యను ఎలా నియంత్రించవచ్చు వంటి వివరాలు నిపుణుల మాటల్లో తెలుసుకుందాం. బిర్లా హార్ట్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సబ్యసాచి పాల్ మాట్లాడుతూ.. రక్తపోటు వెనుక అనేక జీవనశైలి కారకాలను వివరించారు. వీటిలో వ్యాయామం నుంచి ఊబకాయం, ధూమపానం వరకు అనేక కారకాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని డాక్టర్ సబ్యసాచి పాల్ అంటున్నారు. కానీ రోజువారీ ఏరోబిక్ వ్యాయామం రక్తపోటును పెంచుతుంది. ముఖ్యంగా రక్తపోటు అదుపులో లేని వారు, శరీర బరువు పెరిగినవారికి, ఊబకాయంతో బాధపడుతున్నవారికి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఊబకాయం కారణంగా అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా తరచుగా సంభవిస్తుంది. ఇది రక్తపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రిజర్వేటివ్స్, చక్కెర, ఉప్పుతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటుకు కారణమని డాక్టర్ సబ్యసాచి పాల్ చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు, సోడియం ఉంటుంది. ఇవి అధిక రక్తపోటుతో పాటు కిడ్నీ సమస్యలు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి ఫాస్ట్ ఫుడ్ మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ పాల్ సూచిస్తున్నారు. జీవనశైలి కారకాలు మాత్రమేకాకుండా, రక్తపోటుకు మరొక కారకం కూడా ఉంది. అధిక రక్తపోటుకు ఒత్తిడి కూడా కారణం. ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. మీరు హైపర్‌టెన్షన్ రోగి అయితే, ప్రతిరోజూ తప్పనిసరిగా మందులు వాడాల్సి ఉంటుంది. బిఎమ్ బిర్లా హార్ట్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజన్ సియోటియా ఈ విషయాన్ని సూచిస్తున్నారు. చాలా మంది హైపర్ టెన్షన్ కు చికిత్స తీసుకోరని డాక్టర్ అంజన్ అంటున్నారు. సగం కంటే ఎక్కువ మందికి తమకు అధిక రక్తపోటు ఉందనే విషయమే తెలియదు. ఎందుకంటే వారు ఎప్పుడూ రక్తపోటును క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోరు. అలాగే దీనిపై అవగాహన ఉన్న రోగులలో కూడా సగం మంది రోగులు రోజూ మందులు తీసుకోరు. ఈ కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుంది. చికిత్స చేయకపోతే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. దీంతో పక్షవాతం, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తరచుగా రక్తపోటు పరీక్షించుకోవాలి. అలాగే మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇలాచేస్తే రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుంది.

# తక్కువ క్రెడిట్ స్కోర్‌తో బోలెడు సమస్యలు..

## ఈ టిప్స్ పాటిస్తే సమస్యలు ఫసక్..!

భారతదేశంలో ఇటీవల కాలంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా బ్యాంకింగ్ రంగంలో కీలక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా లోన్ ఇవ్వడానికి బ్యాంకులు కస్టమర్ చెల్లింపు పరిస్థితిని తెలుసుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకుంటున్నాయి. పెరిగిన ఖర్చులు, అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది ప్రస్తుత రోజుల్లో సర్వసాధారణమైంది. అయితే లోన్ తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్లినప్పుడు లోన్ ఇవ్వడానికి బ్యాంకులు నిరాకరిస్తూ ఉంటాయి. ముఖ్యంగా బ్యాంకులు లోన్ ఇవ్వడానికి కస్టమర్ క్రెడిట్ స్కోర్‌ను పరిగణలోకి తీసుకుంటున్నాయి. అయితే క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉంటే చాలా సింపుల్‌గా రుణాన్ని రిజెక్ట్ చేస్తూ ఉంటాయి. కస్టమర్లు చేసే కొన్ని తప్పుల కారణంగా తక్కువ సిబిల్ స్కోర్ ఉంటుందని చాలా మందికి తెలియదు. ఈ నేపథ్యంలో లోన్ రిజెక్ట్ కాకుండా ఉండడానికి మెరుగైన క్రెడిట్ స్కోర్ ఎలా మెయింటెన్ చేయాలో? ఓసారి తెలుసుకుందాం. బిల్లుల చెల్లింపు మంచి క్రెడిట్ స్కోర్ మెయింటేన్ చేయాలంటే మీ




క్రెడిట్ కార్డ్ బిల్లులు, లోన్ ఈఎంఐలు, ఇతర బకాయిలను సకాలంలో చెల్లించాలని నిపుణులు చెబుతున్నారు. చెల్లింపులు ఆలస్యంగా చేయడం వల్ల క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని వివరిస్తున్నారు. క్రెడిట్ కార్డుల వినియోగం కస్టమర్లు వారి వద్ద ఉన్న క్రెడిట్ కార్డుల్లో వినియోగ పరిమితిని 30 శాతం కంటే తక్కువ ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. అధిక క్రెడిట్ వినియోగం ఆర్థిక ఇబ్బందులను సూచిస్తుందని తద్వారా క్రెడిట్ స్కోర్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు. రుణాల మిశ్రమం సాధారణంగా మన అవసరానికి సంబంధించి తీసుకున్న రుణాలు మన క్రెడిట్ స్కోర్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. సెక్యూర్డ్ రుణాలు అంటే గృహ రుణాలు వంటివి, అలాగే అసురక్షిత క్రెడిట్ అంటే క్రెడిట్ కార్డ్‌ల వంటివి ఉపయోగించే సమయంలో జాగ్రత్త వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా క్రెడిట్ కార్డుల తీసుకునే సమయంలో మనకు అవసరమైన క్రెడిట్‌ను మాత్రమే తీసుకోవాలని పేర్కొంటున్నారు. లోన్ అప్లికేషన్ల వినియోగం మీరు లోన్ లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసిన ప్రతిసారీ రుణదాత మీ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేస్తాడు. ఫలితంగా మీ రుణ అవసరాన్ని బేరీజు వేసుకుని మీ క్రెడిట్ స్కోర్ తగ్గే ప్రమాదం ఉంది. అందువల్ల లోన్ తీసుకోవాలని అనుకున్నప్పుడు 15 రోజుల వ్యవధిలోనే మీకు అవసరమైన బ్యాంకులకు వెళ్లి రుణ వడ్డీ రేట్లను కనుగొనడం ఉత్తమం. ఇలా చేయడం ద్వారా క్రెడిట్ స్కోర్ తగ్గదని నిపుణులు పేర్కొంటున్నారు. క్రెడిట్ నివేదిక లోపాలు లేదా అనధికారిక లావాదేవీలు లేవని నిర్ధారించుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను కాలానుగుణంగా సమీక్షించడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మీరు ఏవైనా వ్యత్యాసాలను కనుగొంటే వాటిని సరిదిద్దడానికి వెంటనే సంబంధిత ఏజెన్సీకు నివేదించాలని సూచిస్తున్నారు.

# ప్రయాణికులకు శుభవార్త! ఈ అన్ని రైల్వే స్టేషన్లలో టికెట్ల కోసం డిజిటల్ చెల్లింపు సదుపాయం

రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఇప్పుడు రైల్వే స్టేషన్లలో రైలు టిక్కెట్లు కొనుగోలు చేసేటప్పుడు ప్రయాణీకులు కోడ్ ద్వారా డిజిటల్‌గా ఛార్జీలను చెల్లించవచ్చు. పశ్చిమ రైల్వేలు గుజరాత్‌లోని రాజ్‌కోట్, భావ్‌నగర్ డివిజన్‌లలోని అన్ని స్టేషన్లలో కోడ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇక త్వరలో అన్ని స్టేషన్‌లలో ఈ విధానం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కొత్త కార్యక్రమం కింద రాజ్‌కోట్ డివిజన్‌లోని రాజ్‌కోట్, జామ్‌నగర్, సురేంద్రనగర్, ద్వారక సహా అన్ని చిన్న, పెద్ద స్టేషన్‌లలోని అన్ని రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్ టికెట్ కౌంటర్లలో క్యూఆర్ కోడ్ ద్వారా రైల్వే టిక్కెట్‌ల చెల్లింపును అంగీకరించే సౌకర్యం కల్పించామని డివిజనల్ రైల్వే ప్రతినిధి తెలిపారు. డివిజనల్ రైల్వే మేనేజర్ అశ్వనీ కుమార్, భావ్‌నగర్ డివిజనల్ రైల్వే మేనేజర్ రవీష్ కుమార్ లు క్యూఆర్ కోడ్‌ని ఉపయోగించి టికెట్ ఛార్జీలను డిజిటల్‌గా చెల్లించాలని ప్రయాణికులను అభ్యర్థించారు. భావ్‌నగర్ డివిజన్‌లోని భావ్‌నగర్ టెర్మినస్, బోటాడ్, గాంధీగ్రామ్, జునాగఢ్, పోర్ బందర్, వెరావల్‌తో సహా అన్ని చిన్న, పెద్ద స్టేషన్‌లలోని అన్ని రిజర్వ్ చేయబడిన, రిజర్వ్ చేయని టికెట్ కౌంటర్లలో కోడ్ ద్వారా రైల్వే టిక్కెట్‌ల చెల్లింపును అంగీకరించే సౌకర్యం అందించారు. రాజ్‌కోట్, భావ్‌నగర్ డివిజన్




డిజిటల్ చెల్లింపు పద్ధతులను ఉపయోగించి నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి, ప్రయాణీకులకు సాఫీగా, మరింత సమర్థవంతమైన సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. డివిజన్‌లోని రిజర్వేషన్ కార్యాలయం, బుకింగ్ కార్యాలయం అన్ని కౌంటర్లలో కోడ్ పరికరాలు అమర్చారు. రైల్వే ప్రయాణికులు టిక్కెట్ ఛార్జీలు చెల్లించేందుకు క్యూఆర్ కోడ్ డిజిటల్ మాధ్యమం సౌకర్యం కల్పిస్తున్నారు. రైల్వే ప్రయాణికులు ఇప్పటికే యూటీఎస్ మొబైల్ యాప్, వంటి వివిధ డిజిటల్ చెల్లింపు ఎంపికలను టిక్కెట్ ఛార్జీని చెల్లించడానికి అందుబాటులో ఉన్నాయి. ఈ రకమైన డిజిటల్ చెల్లింపు వ్యవస్థను మరింత ఉపయోగకరంగా, సాఫీగా మార్చే లక్ష్యంతో, రాజ్‌కోట్ డివిజన్ దీనిని విస్తరించింది. ఈ కొత్త డిజిటల్ చెల్లింపు విధానం ఇప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా టిక్కెట్ ఛార్జీలు చెల్లించడానికి ప్రయాణీకులకు మరింత సౌలభ్యాన్ని అందిస్తుంది. దీని ద్వారా ఏ ప్రయాణీకుడైనా తన టికెట్ ఛార్జీలను సజావుగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించవచ్చు.

# అద్దె ఒప్పందం 11 నెలలకే ఎందుకు చేసుకుంటారో తెలుసా.?




ఇంటి కోసం లేదా దుకాణం కోసం అద్దెకు తీసుకోవడం సర్వసాధారణమైన విషయం. దేశంలో చాలా సొంతింటిలో ఉంటున్న వారి కంటే, సొంత దుకాణాల్లో వ్యాపారాలు చేస్తున్న వారి కంటే అద్దె ఇంట్లో ఉంటున్న వారే ఎక్కువని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే అద్దెకు తీసుకునే సమయంలో రెంటల్ అగ్రిమెంట్ చేసుకుంటారని మనకు తెలిసిందే. అద్దెకు ఇచ్చే వారికి, అద్దె తీసుకునే వారి మధ్య ఈ ఒప్పందం జరుగుతుంటుంది. రెంటల్ అగ్రిమెంట్‌లో యజమాని పేరు, చిరునామా, అద్దె మొత్తం ఎంత.? ఎంత వ్యవధి కోసం అద్దె తీసుకుంటున్నారు, ఇంకా ఏమైనా ఇతర నిబంధనలు లేదా షరతులు ఉంటే వాటిని అందులో పేర్కొంటారు. అద్దె ఒప్పందం అనేది ఒక రకమై లీజు ఒప్పందం లాంటిది. వీటిని వైట్ పేపర్స్‌పై లేదా, బాండ్ పేపర్‌పై రాసి సాక్ష్యుల సమక్షంలో ఒప్పందాలు చేసుకుంటారు. అయితే చాలా వరకు రెంటల్ అగ్రిమెంట్స్ 11 నెలల వ్యవధికి మాత్రమే చేసుకుంటారు. అయితే 11 నెలలకే రెంటల్ అగ్రిమెంట్ ఎందుకు చేసుకుంటారన్న దానిపై ఎప్పుడైనా సందేహం వచ్చిందా.? దీని వెనకాల అసలు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. 11 నెలలకు రెంటల్ అగ్రిమెంట్ చేసుకోవడానికి కారణాల్లో రిజిస్ట్రేషన్ చట్టం 108 ఒకటి. రిజిస్ట్రేషన్ చట్టం 1908లో సెక్షన్ 17 నిబంధనల ప్రకారం ఏడాది కంటే తక్కువ లీజు ఒప్పందం చేసుకోవడం కుదరదు. ఏడాదికి లీజు ఒప్పందం చేసుకుంటే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ ఛార్జిలు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా కాస్త వ్యయప్రయాసలతో కూడుకున్న అంశం కావడంతో చాలా మంది కేవలం 11 నెలలకే రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. తిరిగి 11వ తనెల పూర్తి కాగానే మళ్లీ, మరో 11 నెలలకు రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. ఇదండీ 11 నెలల రెంటల్ అగ్రిమెంట్ వెనకాల ఉన్న అసలు ఉద్దేశం.

# 21 ఏళ్లలో రూ. 70 లక్షలు.. నెలకు ఎంత సేవ్ చేయాలంటే..



సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సేవ్ చేసుకోవాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఇది వారి వారి ఆదాయాలకు అనుగుణంగా మారుతుంటుంది. సంపాదించే ప్రతీ ఒక్కరూ సేవింగ్స్ చేయాలని ఆర్థిక నిపుణులు సైతం చెబుతుంటారు. ఒకప్పుడు కర్చు పెట్టిన తర్వాత మిగిలిన మొత్తాన్ని సేవ్ చేసే వారు. కానీ ప్రస్తుతం పొదుపు చేసిన తర్వాత మిగిలిన మొత్తాన్నే ఖర్చు చేస్తున్నారు. ఇక పెట్టుబడి పెట్టేందుకు ఎన్నో రకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. కష్టపడి సంపాదించిన సొమ్ముకు భద్రతతో పాటు, మంచి రిటర్న్ రావాలని ప్రతీ ఒక్కరూ ఆశిస్తుంటారు. అలాంటి వారి కోసమే కేంద్ర ప్రభుత్వ సంస్థ పోస్టాఫీస్ పలు రకాల పథకాలను అందిస్తోంది. ఇలాంటి బెస్ట్ స్కీమ్స్‌లో సుకన్య సమృద్ధి యోజన ఒకటి. బాలికల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకంలో రూ. 250 నుంచి గరిష్టంగా ఏడాదికి రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఈ పథకంలో మొత్తం 15 ఏళ్లు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. 21 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ లభిస్తుంది. మరి ఈ పథకంలో భాగంగా రూ. 70 లక్షలు పొందాలంటే నెలకు ఎంత ఇన్వెస్ట్ చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీ కూతురు పుట్టిన రోజు నుంచే సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రారంభించి ఏటా రూ. 1.5 లక్ష డిపాజిట్ చేశారనుకుందాం. ఈ లెక్కన మీరు ప్రతీ నెల రూ. 12,500 సేవ్ చేయాల్సి ఉంటుంది. ఇలా 15 ఏళ్లు పెట్టుబడి పెడితే మొత్తం రూ. 22,50,000 అవుతుంది. ప్రస్తుతం ఈ పథకానికి 8.2 శాతం వడ్డీ లభిస్తోంది. 21 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ సమయంలో ర. 46,77,578 వడ్డీగా పొందుతారు. దీంతో మీ కూతురు 21 ఏళ్ల నాటికి అసలు, వడ్డీతో కలిపి మొత్తం రూ. 69,27,578 అంటే సుమారు రూ.70 లక్షలు పొందొచ్చు.ఉదాహరణకు మీరు ఒకవేళ 2024 సెప్టెంబర్‌లో ఈ పథకంలో చేరితే మీకు 2045 నాటికి రూ.7 లక్షలు పొందొచన్నమాట.ఇక ఈ పథకంలో పెట్టుబడిఎట్టినవారికి1961లోనిసెక్షన్80%కిందపన్నుఆదాఅవకాశం కూడా లభిస్తుంది.

## వ్యాపారం



# దృష్టి లోపం ఉన్న వారికి కూడా మేలైన బ్యాంకింగ్ సేవలు..

### బ్రెయిలీ డెబిట్ కార్డు లాంచ్ ద్వారా ఆ సమస్యలు దూరం




భారతదేశంలో ఇటీవల కాలంలో బ్యాంకింగ్ సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని బ్యాంకు ఖాతాల ద్వారానే లబ్ధిదారులకు అందిస్తున్నాయి. ముఖ్యంగా జన్-ధన్-ఖాతాలు భారతదేశంలో బ్యాంకింగ్ విప్లవాన్నే సృష్టించాయని చెప్పాలి. భారతదేశ పౌరులందరికీ జీరో బ్యాలెన్స్ అకౌంట్ల ద్వారా బ్యాంకింగ్ సేవలను అన్ని బ్యాంకులు అందించాయి. ముఖ్యంగా డెబిట్ కార్డుల ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు కూడా పెరిగాయి. డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి బ్యాంకులకు వెళ్లే అవసరం లేకుండా డెబిట్ కార్డులను ఉపయోగించి ఏటీఎంల ద్వారా నగదు విత్‌డ్రా చేసుకునే వారు ఇటీవల కాలంలో బాగా పెరిగారు. అయితే దృష్టి లోపం ఉన్న వారు బ్యాంకింగ్ సేవలను పొందడంలో ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా వారికంటూ ప్రత్యేక చర్యలు ఏవీ లేకపోవడంతో వారు ఇంకా నగదు డిపాజిట్, విత్‌డ్రా కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో దృష్టి లోపం ఉన్న వారికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ గుడ్‌న్యూస్ చెప్పింది. బ్రెయిలీ డెబిట్ కార్డులను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో పీఎన్‌బీ తీసుకున్న చర్యలు గురించి వివరాలను తెలుసుకుందాం. ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ దృష్టి లోపం ఉన్న కస్టమర్ల కోసం పీఎన్‌బీ అంత: దృష్టి పేరులో బ్రెయిలీ డెబిట్ కార్డ్‌ను ప్రారంభించింది. ఈ కాంటాక్ట్‌లెస్ నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (ఎన్‌సీఎంసీ) డెబిట్ కార్డ్ రూపే నెట్‌వర్క్‌లో అందుబాటులో ఉందని పీఎన్‌బీ ఇటీవల ఓ ప్రకటనలో తెలిపింది. కొత్త బ్రెయిలీ డెబిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టడం అనేది చేరిక, ఆర్థిక సౌలభ్యంపై పీఎన్‌బీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆ బ్యాంకు ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించేందుకు పీఎన్‌బీ ఇలాంటి చర్యలను తీసుకుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇతర బ్యాంకులతో పోలిస్తే పీఎన్‌బీ దృష్టి లోపం ఉన్న కస్టమర్ల కోసం ప్రత్యేక చర్యలను తీసుకోవడం అభినందనీయమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దేశంలోని అందరికీ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఇలాంటి చర్యలు ఉపయోగపడతాయని వివరిస్తున్నారు.

## యూపీఐ నగదు చెల్లింపుల్లో ఆ తప్పు చేశారా..? ఈ టిప్స్ పాటిస్తే మీ సొమ్ము వాపస్




భారతదేశంలో 2016లో నోట్లను రద్దు చేశాక ఆన్‌లైన్ చెల్లింపులు ఊపందుకున్నాయి. ముఖ్యంగా ఎన్‌పీసీఐ అందుబాటులోకి తీసుకువచ్చిన యూపీఐ పేమెంట్స్ సదుపాయం ద్వారా చాలా మంది నగదును ఈజీగా బదిలీ చేస్తున్నారు. ముఖ్యంగా యూపీఐ చెల్లింపుల వల్ల దేశంలో చిల్లర సమస్యకు చెక్ పడినట్లు అయ్యింది. అలాగే వ్యక్తిగత బ్యాంకు అకౌంట్లకు నగదు బదిలీ కూడా బ్యాంకునకు వెళ్లాల్సిన అవసరం లేకుండా యూపీఐ చెల్లింపులు ద్వారా చేయడం ప్రజలకు అలవాటు అయ్యింది. అయితే యూపీఐ ద్వారా ఒక వ్యక్తికి పంపబోయి వేరే వ్యక్తికి నగదును బదిలీ చేస్తే అవి తిరిగి రావు అని చాలా మంది చెబుతూ ఉంటారు. కానీ, నిర్దిష్ట విధానాన్ని పాటించడం ద్వారా మనం పొరపాటున వేరే వ్యక్తికి బదిలీ చేసిన సొమ్మును వాపస్ పొందవచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో యూపీఐ ద్వారా వేరే వ్యక్తికి బదిలీ చేసిన సొమ్మును ఎలా వాపసు పొందవచ్చో? ఓసారి తెలుసుకుందాం. యూపీఐ ద్వారా బదిలీ చేసిన నగదు వాపసు పొందడం ఇలా మీరు ముందుగా ఏ యాప్ ద్వారా నగదు బదిలీ చేశారో? ఆ యాప్‌లో లావాదేవీ నెంబర్ ద్వారా టిక్కెట్ రైజ్ చేసి కంప్లైంట్ చేయాలి. అనంతరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌ను సందర్శించి, 'వివాద పరిష్కార యంత్రాంగం' విభాగాన్ని సెలెక్ట్ చేసి ఆన్‌లైన్ ఫారమ్‌ను పూరించాలి. లావాదేవీ ఐడీ, వర్చువల్ చెల్లింపు చిరునామా, బదిలీ చేసిన మొత్తం, లావాదేవీ తేదీ, ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్‌తో సహా అవసరమైన వివరాలను అందించాలి. అనంతరం అకౌంట్‌లో సొమ్ము బదిలీ జరిగినట్లు మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను అప్‌లోడ్ చేయాలి. అక్కడ మీ ఫిర్యాదుకు కారణం 'మరో ఖాతాకు తప్పుగా బదిలీ చేయబడింది' ఎంచుకోవాలి. అనంతరం మీ ఫిర్యాదు పరిష్కారమవుతుంది. ఒకవేళ సమస్య పరిష్కరించకపోతే ముందుగా టీపీఏపీ, తర్వాత పీఎస్‌పీ బ్యాంక్ (చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్ బ్యాంక్), అనంతరం బ్యాంకును సమస్య పరిష్కారం కోసం సంప్రదించాలి. ఒక నెల తర్వాత కూడా సమస్య పరిష్కారం కాకపోతే లేదా ప్రతిస్పందనతో మీరు అసంతృప్తి చెందితే, డిజిటల్ లావాదేవీల కోసం ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌ని సంప్రదించాలి.

## ప్రత్యేక ఎఫ్‌డీలపై కాలపరిమితి పెంపు.. ఆ బ్యాంకుల్లో ప్రత్యేక ఆఫర్లు

భారతదేశంలో పెట్టుబడిదారులు నమ్మకమైన పెట్టుబడి ఎంపికగా ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకుంటూ ఉంటారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా బ్యాంకింగ్ రంగంలో వచ్చిన మార్పుల వల్ల ఎఫ్‌డీల కంటే మంచి పెట్టుబడి ఎంపికలు ప్రజాదరణ పొందుతున్నాయి. క్రమేపి బ్యాంకుల్లో ఎఫ్‌డీల్లో డిపాజిట్ చేసే వారి సంఖ్య క్రమేపి తగ్గుతుంది. ఈ నేపథ్యంలో కస్టమర్లను ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహించడానికి చాలా బ్యాంకులు ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్‌లను లాంచ్ చేస్తున్నాయి. సాధారణ ఎఫ్‌డీలతో పోలిస్తే ఈ ప్రత్యేక ఎఫ్‌డీలు అధిక వడ్డీను అందిస్తున్నాయి. తాజాగా ప్రముఖ బ్యాంకులు అన్నీ ప్రత్యేక ఎఫ్‌డీల కాలపరిమితిని పెంచాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు ప్రత్యేక ఎఫ్‌డీలపై కాలపరిమితిని పెంచాయో? ఓ సారి తెలుసుకుందాం. పొడగింపులను ప్రకటించిన బ్యాంకులు ఇవే ఇండియన్ బ్యాంక్ తన ప్రత్యేక ఎఫ్‌డీల కోసం పొడిగింపును ప్రకటించింది. ఎఫ్‌డీ పెట్టుబడిదారులు సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ గడవు జూన్ 30తో ముగిసినా మరోసారి పెంచారు. ఐడీబీఐ బ్యాంక్‌కు సంబంధించిన ప్రత్యేక ఉత్సవ్ ఎఫ్‌డీల గడువు కూడా సెప్టెంబర్ 30, 2024 వరకు పొడిగించారు. వాస్తవానికి ఈ పథకం గడువు జూన్ 30, 2024న ముగిసినా వినియోగదారులను ఆకర్షించడానికి బ్యాంకు మరోసారి గడువును పొడగించింది. పంజాబ్ సింధ్ బ్యాంక్ లిమిటెడ్ పిరియడ్ ప్రత్యేక డిపాజిట్ల కాలపరిమితిని పెంచింది. ఈ గడువు సెప్టెంబర్ 30, 2024కి ముగుస్తుంది. ప్రముఖ బ్యాంకు ఎస్‌బీఐ కూడా ప్రత్యేక డిపాజిట్లపై కాలపరిమితిని పెంచింది. అమృత్ కలాష్ స్కీమ్, ఎస్‌బీఐ వీ కేర్ ఎఫ్‌డీల కాలపరిమితిని ఎస్‌బీఐ పెంచింది. ఎస్‌బీఐ కూడా ప్రత్యేక ఎఫ్‌డీలపై కాలపరిమితిని సెప్టెంబరు 30, 2024 వరకు పెంచింది.




# నృత్య తపస్వి



ఆమె ప్రయాణం నాట్యం. ఆమె ప్రయత్నం నాట్యకళకు జీవం పోయడం. నాలుగేళ్ల వయసు నుంచి కూచిపూడిని జీవనాడిగా చేసుకుని., 69 ఏళ్ల వయసులోనూ కళను వీడలేదు హైదరాబాద్ వాసి మద్దాలి ఉషాగాయత్రి. సుదీర్ఘ నృత్య ప్రయాణంలో భారత్‌తోపాటు దేశ విదేశాల్లో ఎన్నో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.వందల మంది ఔత్సాహికులు కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా 200కు పైగా నృత్యాంశాలకు సోలోగా కొరియోగ్రఫీ చేశారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలికి బ్యాలే చేసి, కేంద్ర ప్రభుత్వ అవార్డులు పొందారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డును అందుకున్న డా. ఉషా గాయత్రి నృత్య ప్రయాణం తెలుసుకుంటే ఈ కళాసేవ ఒక తపస్సులా అనిపించకమానదు. “కూచిపూడి నృత్యానికి సంబంధించిన సాహిత్యం, రచనలు చాలా తక్కువగా ఉన్నాయి. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పుస్తకాలుగా తీసుకురావాలనేది నా చిరకాల స్వప్నం. దానిని నిజం చేయాలనే ప్రయత్నంలో ఉన్నాను” అని తనను తాను పరిచయం చేసుకున్న తపస్వి ఉషాగాయత్రి తన నృత్య జీవన గమ్యాన్ని ఇలా మనముందుంచారు. “నాలుగేళ్ల వయసులో ఉదయ్ శంకర్ శిష్యుడైన దయాల్ శరణ్ వద్ద నాట్యాభ్యాసం మొదలుపెట్టాను. ఇక్కడే కథక్, ఒడిస్సీ, సంగీతం కూడా నేర్చుకున్నాను. ఆ తర్వాత ప్రఖ్యాత గురువు వేదాంతం జగన్నాథ శర్మ వద్ద కూచిపూడి, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, పద్మభూషణ్ డా.వెంపటి చినసత్యం, వేదాంతం ప్రహ్లాద శర్మ వద్ద యక్షగానాలు, ప్రఖ్యాత కళాక్షేత్ర గురువు కమలారాణి వద్ద నట్టువాంగం, పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ వద్ద పదములు నేర్చుకున్నాను. 1988లో హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఏ. పూర్తయ్యింది. అంతేకాకుండా ‘తెలుగు సాహిత్యంలో సత్యభామ పాత్ర వృద్ధి, వికాసం, నాట్యంలో అవతరణ‘ అనే అంశం మీద పరిశోధన చేసి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పొందాను. రాజీవ్‌గాంధీ విశ్వవిద్యాలయంలోని నృత్య విభాగంలోనూ పనిచేశాను. ఆ తర్వాత దాదాపు పాతిక సంవత్సరాలు పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం చేశాను. నాట్యానికే అంకితం అవ్వాలనే తపనతో ఉద్యోగానికి వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నాను. ‘నృత్యకిన్నెర‘ పేరుతో ఏర్పాటు చేసిన సంస్థ ఆధ్వర్యంలో వందల మందికి శిక్షణనిస్తూ వచ్చాను. ఇందులో 50 మంది శిష్యులు నృత్యంలో డిప్లొమా సర్టిఫికెట్లు పొందారు. 10 మంది చిన్నారులు భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీసీఆర్‌టీ స్కాలర్‌షిప్ పొందారు. నా శిష్యులు దేశవిదేశాల్లో స్థిరపడటమే కాకుండా నృత్యంలో పీహెచ్‌డీ, ఎం.ఏ. పట్టాలు పొంది గురువులు, నర్తకులుగా అభివృద్ధి చెందారని చెప్పుకోవడం ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. పాదం కదపని వేదిక లేదు సంగీత నాటక అకాడమీ, సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, టీటీడీ, రాష్ట్ర సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో ఎన్నో వందల ప్రదర్శనలు. దేశంలోని న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లోనే కాకుండా విదేశాల్లోనూ ప్రదర్శనలు ఇచ్చాను. భారత స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో 1997లో మారిషస్‌లో ఇచ్చిన ప్రదర్శనకుగాను ఆనాటి ప్రెసిడెంట్ సత్కరించడం ఒక గొప్ప జ్ఞాపకం. ప్రదర్శనల కోసం శిష్యులతోపాటు యూకే, యూరోప్‌లలో పర్యటించాను.

ఎంతో ప్రోత్సాహం..

ఈ నృత్య ప్రయాణంలో నా జీవిత భాగస్వామి మద్దాళి రఘురామ్ ప్రోత్సాహం ఎనలేనిది. ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకున్నాను. వాటిలో .. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో 2001లో అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ అవార్డు ‘హంస పురస్కారాన్ని’, 2004లో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ప్రతిభా పురస్కారం, యూరప్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ నర్తకిగా, న్యూయార్క్‌లో ఉత్తమ నాట్యగురువుగా, సిలికాన్ ఆంధ్ర అంతర్జాతీయ కూచిపూడి కన్వెన్షన్ లో ఆనాటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు, మారిషస్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నృత్యరత్న బిరుదుతోపాటు, ఉత్తమ నర్తకి-నాట్యగురు అవార్డులను పొందాను. 1984లో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (న్యూ ఢిల్లీ) ఆధ్వర్యంలో ఉత్తమ కళాకారిణిగానూ, భారత్‌తో పాటు విదేశాల్లో నిర్వహించిన పలు అంతర్జాతీయ కూచిపూడి నృత్యోత్సవాలకు న్యాయనిర్ణేతగా సేవలందించాను. ఈ నెల 6న రాష్ట్రపతి చేతుల మీదుగా కేంద్ర సంగీత నాటక పురస్కారాన్ని వీల్‌చెయిర్‌లో ఉండే అందుకున్నా ను. నా శ్వాస ఉన్నంతవరకు కళాసేవలో తరించాలని, కళలో ఔత్సాహికులను నిష్ణాతులను చేయాలన్నదే నా తపన’ అంటూ ఉషాగాయత్రి తన సుదీర్ఘ నృత్య ప్రయాణాన్ని ఎంతో ఆనందంగా మన ముందు ఆవిష్కరించారు.



# విజయ విభావరి

బెంగళూరుకు చెందిన విభా హరీష్‌ది చింతల్లేని కుటుంబం. 16 ఏండ్ల వయసులో ఆమెకు పాలిసిస్టిక్ ఒవేరియన్ సింగ్రోమ్ (పీసీఓఎస్) సమస్య ఉన్నట్టు గ్రహించారు. చాలా సామాన్యమైనదిగా కనిపించే ఈ హార్మోన్ సమస్య నిజానికి ఎంతో చిరాకు కలిగిస్తుంది. రుతుక్రమంలో మార్పుల నుంచి, సంతానలేమి వరకు ఎన్నో ఇబ్బందులకు దారితీస్తుంది. విభా తల్లి ఒక వైద్యురాలు కావడంతో, ఈ సమస్యకు శాశ్వతమైన చికిత్స ఉండదనీ.. ఆహారపు అలవాట్ల ద్వారా చాలావరకు అదుపులో ఉంచుకోవచ్చనీ గ్రహించారు. ఆ దిశగా అధ్యయనం చేస్తూ అసలు సమతుల ఆహారాన్ని తనే ఎందుకు మార్కెట్ చేయకూడదని అనుకున్నారు. అలా మొదలైందే కాస్మిక్స్. హార్మోన్ ఇన్‌బ్యాలెన్స్ నుంచి జుత్తు రాలడం వరకు చాలా సమస్యలను నియంత్రించే దిశగా పోషకాహారాన్ని అందిస్తున్నారు ఆమె. అనతి కాలంలోనే కాస్మిక్స్ వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకుంది. విభా తన వ్యాపార దక్షతతో పెట్టుబడుల రియాలిటీ షో%శ్రా% షార్క్ ట్యాంక్ న్యాయనిర్ణేతల మనసును కూడా గెలుచుకుంది. కోటి రూపాయల పెట్టుబడిని అందుకుంది. దక్షిణాది నుంచి ముంబయికి చేరుకుని, అక్కడివారిని ఒప్పించడం కష్టమైనా అసాధ్యంగా తోచలేదు అంటారు విభా. ప్రతిభకు ప్రాంతీయ పరిమితులు ఉండవు కదా!

# సంతోషానికి ఆహారానికి లింక్



## మీరెప్పుడూ సంతోషంగా ఉండాలంటే ఈ సూపర్ ఫుడ్స్ తినండి!!

జీవితంలో ప్రతి వ్యక్తి సంతోషంగా ఉండాలని కోరుకుంటాడు. అయితే ప్రస్తుత మానవుల జీవనశైలి పని విధానం వారిని సంతోషంగా ఉండనివ్వటం లేదు. విపరీతమైన పని ఒత్తిడి వల్ల శరీరంలో సంతోషాన్ని కలిగించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. మనం సంతోషంగా ఉండడం లేదా విషాదంగా ఉండడం అనేది మన శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ల మీద ఆధారపడి ఉంటుంది. సంతోషానికి ఆహారానికి లింక్ ఉంటుంది. మనకు సంతోషాన్ని కలిగించే హార్మోన్లు కొన్ని రకాల ఆహారపదార్థాలను తిన్నప్పుడు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని చెబుతున్నారు. సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచే కొన్ని రకాల ఆహార పదార్థాలు సంతోషానికి కారణమవుతాయని, వాటిని మనం ఆహారంలో తీసుకోవడం వల్ల మనం సంతోషంగా జీవించగలుగుతాం అని చెబుతున్నారు. పిఠాపురంను చుట్టుముట్టిన జగన్ సైన్యం ఇక అటువంటి ఆహారాలలో ముఖ్యమైనది బచ్చలి కూర. ప్రతిరోజు మీ ఆహారంలో బచ్చలి కూరను తీసుకుంటే సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచడంలో, మిమ్మల్ని సంతోషంగా ఉంచడంలో సహాయపడే పోషకాలను కలిగి ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల కూడా ఒత్తిడి, ఆందోళన క్రమంగా తగ్గుతుంది. ఇది మన శరీరంలోని సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని గణనీయంగా పెంచుతుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే సాల్మన్ ఫిష్ కూడా మన సంతోషాన్ని పెంచే హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది మెదడు పనితీరును పెంచడంతోపాటు, మానసిక స్థితిని మెరుగుపరిచి మనం సంతోషంగా ఉండేలా చేస్తుంది.బ్లూబెర్రీస్ తీసుకోవడం వల్ల కూడా మనసు ఉల్లాసంగా ఉంటుంది. ద్రాక్ష పండ్లను తినడం వల్ల మీరు ఒత్తిడికి గురికాకుండా ఉంటారు. ఇక అదే విధంగా అవకాడో ను మూడు బూస్టింగ్ ఫుడ్ అంటారు. విటమిన్ మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉండే అవకాడో మన శరీరంలో సంతోషకరమైన హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడుతుంది. కాబట్టి సంతోషంగా ఉండాలి అనుకునేవారు ఈ ఆహారాలను తినడం అసలు మర్చిపోవద్దు.

## వివో మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో టీ3 5జీ ఫోన్‌ను గురువారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. గతేడాది ఏప్రిల్ లో ఆవిష్కరించిన వివో టీ2 5జీ ఫోన్ కొనసాగింపుగా మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ (%ఎఅజశీ ు3 5+%) ఫోన్ ను ఆవిష్కరించింది. ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ చిప్ సెట్, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, అమోలెడ్ డిస్ ప్లే, ద్యుయల్ రేర్ కెమెరా యూనిట్ ఉంటాయి. రెండు ర్యామ్ స్టోరేజీ వేరియంట్లు, రెండు రంగుల్లో వివో టీ3 5జీ ఫోన్ లభిస్తుంది. ఈ నెలాఖరు నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. వివో టీ3 5జీ ఫోన్ రెండు రంగులు కాస్మిక్ బ్లూ, క్రిస్టల్ ఫ్లేక్ కలర్స్‌లో లభిస్తుంది. 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.19,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.21,999లకు లభిస్తుంది.

# మీలో ఈ లక్షణాలుంటే అస్సలు నిర్లక్ష్యం చేయకండి..



## వెంటనే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోండి..

వృద్ధాప్యానికి చేరువవుతున్నా కొద్ది కొందరిలో థైరాయిడ్ హార్మోన్ మోతాదుల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లెవల్స్ తగ్గడమే ఎక్కువగా జరుగుతుంది. థైరాయిడ్ లెవల్స్ తగ్గడాన్నే హైపో థైరాయిడిజమ్ అంటారు. పరీక్షలు చేయించుకోకపోతే ఈ హైపో థైరాయిడిజమ్ ఉన్నట్టు కూడా తెలియదు. లక్షణాలు స్పష్టంగా లేకపోవటం, ఇతరత్రా జబ్బుల లక్షణాల మాదిరిగా కనిపించటమే అందుకు ప్రధాన కారణం. అయితే, థైరాయిడ్ హార్మోన్ తగినంతగా లేకపోతే అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. జ్ఞాపకశక్తి, విషయ గ్రహణ సామర్థ్యం కూడా తగ్గిపోవచ్చు. అధిక బరువు, మగత, పొడి చర్మం, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని చాలావరకు వృద్ధాప్య సంబంధ మార్పులుగా భావిస్తుంటారు. కానీ వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. వృద్ధాప్యంలో వచ్చే హైపో థైరాయిడిజం లక్షణాల గురించి అవగాహన పెంచుకుని, అనుమానం వస్తే తక్షణమే పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

హైపోథైరాయిడిజం లక్షణాలు కొలెస్ట్రాల్ పెరగటం

చాలా సందర్భాల్లో వృద్ధుల్లో ఇదొక్కటే హైపో థైరాయిడిజమ్ లక్షణం కావొచ్చు. ఎందుకంటే థైరాయిడ్ హార్మోన్లు పడిపోయినప్పుడు శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దాంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి.

గుండె బలహీనం..

హైపో థైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె వైఫల్యానికి దారితీసేవే. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నిస్సత్తువ ఆవహిస్తుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుంది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీస్తుంది.

మలబద్ధకం..

థైరాయిడ్ హార్మోన్లు తగ్గితే పేగుల కదలికలు నెమ్మదిస్తాయి. దాంతో తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. జీర్ణమైన ఆహారం విసర్జితమవడం కూడా ఆలస్యంగానే జరుగుతుంది. ఫలితంగా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది.

ఒంట్లో నొప్పులు..

కొంతమందిలో ఒళ్లు నొప్పులు ఒక్కటే థైరాయిడ్ సమస్యకు సంకేతం కావొచ్చు. హైపో థైరాయిడిజమ్‌లో జీవక్రియల వేగం తగ్గుతుంది. దాంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు తలెత్తుతుంటాయి.

మానసిక సమస్యలు..

తక్కువ వయసులో థైరాయిడ్ పనితీరు తగ్గిన వారిలో డిప్రెషన్ ఉండటం ఎక్కువగా చూస్తుంటాం. ఇది వృద్ధుల్లోనూ తక్కువేమీ కాదు. హైపో థైరాయిడిజం వృద్ధాప్యంలో కుంగుబాటుకు గురిచేస్తుంది.

మతిమరుపు..

ఏదీ ఎక్కువసేపు జ్ఞాపకం ఉండకపోవడం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపోవడం లాంటివి కూడా హైపో థైరాయిడిజమ్ లక్షణాలు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయ అవగాహనలో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి.

# చర్మ సంరక్షణలో గుమ్మడికాయను ఇలా ఉపయోగించండి



## డౌటేలేదు మీ చర్మం మెరిసిపోతుంది.

గుమ్మడికాయ చాలా గుణాలను కలిగి ఉన్న కూరగాయ, కానీ చాలా తక్కువగా ఇష్టపడతారు. మీరు కూడా గుమ్మడికాయ తినడం ఇష్టం లేకుంటే, మీరు దానిని మీ సౌందర్య చికిత్స లేదా చర్మ సంరక్షణ కోసం ఉపయోగించవచ్చు. గుమ్మడి కూర తింటే బోరింగ్ గా అనిపిస్తుందా? అయితే ఈ విధంగా మీరు దీన్ని సౌందర్య చికిత్సలో ఉపయోగించవచ్చు. గూస్ బంప్స్: నిగనిగలాడుతున్న ఎర్రటి నాగుపామును చూసారా? వైరల్ అవుతున్న వీడియో..! గుమ్మడికాయతో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోండి. గుమ్మడికాయ అందరికీ తెలిసిన కూరగాయ. అయితే, ఈ కూరగాయలను ఇష్టపడే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. గుమ్మడికాయ కూర చేసేటప్పుడు ప్రజలు తరచుగా దాని గింజలను పారేస్తారు, బహుశా గుమ్మడి గింజలు అనేక సౌందర్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని వారికి తెలియకపోవచ్చు. అవును, మీరు సరిగ్గా చదువుతున్నారు. బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో గుమ్మడి గింజలు ఎలా ప్రభావవంతంగా ఉంటాయో తెలుసుకుందాం. గుమ్మడికాయ ఫేస్ మాస్క్ మీరు గుమ్మడికాయ పురీకి కొన్ని చుక్కల తేనె మరియు పాలు జోడించడం ద్వారా ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు, ఇది చర్మాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. గుమ్మడికాయలో ఎంజైమ్‌లు మరియు ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మాన్ని మెల్లగా ఎక్స్‌ఫోలియేట్ చేసి మెరుస్తూ ఉంటాయి. ఈ మాస్క్ వేసుకునే ముందు, ముఖాన్ని శుభ్రం చేసి 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. గుమ్మడికాయ బాడీ స్క్రబ్ గుమ్మడికాయను ఉపయోగించే మరొక మార్గం ఏమిటంటే, గుమ్మడికాయ పురీని బ్రౌన్ షుగర్ మరియు ఆలివ్ ఆయిల్‌తో కలిపి బాడీ స్క్రబ్‌గా ఉపయోగించడం. బ్రౌన్ షుగర్ మరియు గుమ్మడికాయ కలిసి వాటి సహజ ఎంజైమ్‌లతో చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని లోతుగా తేమ చేస్తుంది, మృదువుగా మరియు కాంతివంతంగా చేస్తుంది. గుమ్మడికాయ గుజ్జులో కొన్ని చుక్కల విచ్ హాజెల్ మరియు లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్‌లను జోడించడం ద్వారా ప్రారంభించండి. గుమ్మడికాయలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి, అయితే మంత్రగత్తె హాజెల్ సహజ ఆస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది, రంధ్రాలను బిగించి, చర్మంలో నూనె ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది. క్రీమీ హెయిర్ ట్రీట్‌మెంట్ చేయడానికి, గుమ్మడికాయ పురీని పెరుగు మరియు ఒక టీస్పూన్ కొబ్బరి నూనెతో కలిపి అప్లై చేయండి. గుమ్మడికాయలో విటమిన్ ఎ మరియు సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. పెరుగు ప్రోటీన్ మరియు తేమను జోడిస్తుంది, అయితే కొబ్బరి నూనె దెబ్బతిన్న జుట్టును కండిషన్ మరియు రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. తడి జుట్టుకు మాస్క్‌ని అప్లై చేసి, 30 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై షాంపూ చేసి, మృదువుగా, మెరిసే జుట్టు కోసం మామూలుగా కండిషన్ చేయండి. గుమ్మడికాయ పెదవి స్క్రబ్ గుమ్మడికాయతో చేసిన లిప్ స్క్రబ్ సహాయంతో, పొడి మరియు పగిలిన పెదాలను వదిలించుకోవచ్చు. తీపి మరియు స్పైసి ఎక్స్‌ఫోలియేటింగ్ చికిత్స కోసం గుమ్మడికాయ పురీని గ్రాన్యులేటెడ్ చక్కెర మరియు కొద్దిగా దాల్చిన చెక్కతో కలపండి. స్క్రబ్‌ని మీ పెదవులపై వృత్తాకార కదలికలో నెమ్మదిగా మసాజ్ చేయండి, తద్వారా మృత చర్మ కణాలు తొలగిపోయి లోపల మృదువైన చర్మం కనిపిస్తుంది. గోరువెచ్చని నీటితో స్క్రబ్‌ను కడగాలి, ఆపై అదనపు తేమ మరియు రక్షణ కోసం లిప్ బామ్‌ను వర్తించండి.

# కెరీర్‌లో తొలిసారి 5 వికెట్ల హాల్‌తో సరికొత్త చరిత్ర..

టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేసి తొలి 5 వికెట్లు తీసిన న్యూజిలాండ్ బౌలర్ ఎవరని ప్రశ్నిస్తే.. మిచెల్ సాంట్నర్ పేరు చెప్పవచ్చు. ఎందుకంటే సాంట్నర్ టెస్టులో మొదటి ఐదు వికెట్లు పడగొట్టడానికి మొత్తం 862.3 ఓవర్లు బౌల్ చేశాడు. 2015లో టెస్టు క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన మిచెల్ సాంట్నర్ గత 47 ఇన్నింగ్స్‌ల్లో ఒక్కసారి కూడా 5 వికెట్లు తీయలేకపోయాడు. కానీ పూణె వేదికగా భారత్‌తో జరుగుతున్న 2వ టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సాంట్నర్ తన స్పిన్‌తో దాడి చేశాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 19.3 ఓవర్లు వేసిన మిచెల్ సాంట్నర్ 53 పరుగులు మాత్రమే చేసి 7 వికెట్లు పడగొట్టాడు. దీని ద్వారా టెస్టుల్లో అత్యధిక ఓవర్లు వేసి 5 వికెట్లు తీసిన ప్రపంచంలో 2వ బౌలర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ బౌలర్ ఇంటికాబ్ ఆలం అగ్రస్థానంలో ఉన్నాడు. పాక్ స్పిన్నర్ తొలి 5 వికెట్లు తీయడానికి వేసిన మొత్తం ఓవర్ల సంఖ్య 877. ఇప్పుడు 862.3 ఓవర్ల తర్వాత మిచెల్ సాంట్నర్ 5 వికెట్లు పడగొట్టి ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. విశేషమేమిటంటే.. తొలి 5 వికెట్లు తీసిన తర్వాత సాంట్నర్ తన కెరీర్‌లో రెండో 5 వికెట్లు కూడా తీశాడు. అంటే ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ లో 29 ఓవర్లు బౌలింగ్ చేసిన కివీస్ స్పిన్నర్ 104 పరుగులు చేసి 6 వికెట్లు పడగొట్టాడు. దీంతో పుణె టెస్టులో మిచెల్ సాంట్నర్ మొత్తం 13 వికెట్లు పడగొట్టి న్యూజిలాండ్ జట్టుకు చారిత్రాత్మక సిరీస్ విజయాన్ని అందించడంలో సఫలమయ్యాడు.



# భారత్‌లో అత్యధిక టెస్టు సిరీస్‌లు గెలిచిన జట్టు ఏంటో తెలుసా..

భారత్‌లో కేవలం 6 జట్లు మాత్రమే టెస్టు సిరీస్‌లను గెలుచుకున్నాయి. ఈ ఆరు జట్లపై టీమ్ ఇండియా స్వదేశంలో 17 సార్లు ఓడిపోయింది. వీటిలో మూడు జట్లు మూడుసార్ల కంటే ఎక్కువే దక్కించుకున్నాయి. మిగతా మూడు జట్లు మాత్రం కేవలం ఒక్కసారే విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అయితే భారత్‌లో అత్యధిక టెస్టు సిరీస్‌లను గెలుచుకున్న జట్టు ఏది? అనే ప్రశ్న తలెత్తడం సహజం. ఈ ప్రశ్నకు సమాధానం ఇదిగో వెస్టిండీస్: భారత్‌లో అత్యధిక టెస్టు సిరీస్ విజయాలు సాధించిన జట్లలో వెస్టిండీస్ అగ్రస్థానంలో ఉంది. టీమిండియా టెస్టు కెరీర్ తొలినాళ్లలో వెస్టిండీస్ జట్టు సక్సెస్ అయింది. ఫలితంగా 1948, 1958, 1966, 1974, 1983లో స్వదేశంలో టెస్టు సిరీస్‌లను గెలుచుకుంది. ఇంగ్లండ్: వెస్టిండీస్ తర్వాత స్వదేశంలో భారత్‌పై ఇంగ్లండ్ అద్భుత ప్రదర్శన చేసింది. ఇంగ్లండ్ 1933లో తొలిసారిగా భారత్‌లో టెస్టు సిరీస్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత 1974, 1979, 1984, 2012లో విజయం సాధించింది. ఆస్ట్రేలియా: వెస్టిండీస్, ఇంగ్లండ్ తర్వాత స్వదేశంలో టీమిండియాను ఓడించిన జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. ఆస్ట్రేలియా 1956, 1959, 1969, 2004లో భారత్‌లో చారిత్రాత్మక టెస్టు సిరీస్‌లను గెలుచుకుంది. పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్: భారత్‌లో ఒకే ఒక్క టెస్టు సిరీస్ గెలిచిన జట్ల



జాబితాలో పాకిస్థాన్ (1986) అగ్రస్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికా (1999) తర్వాతి స్థానంలో ఉంది. న్యూజిలాండ్ (2024) ఇప్పుడు ఈ జాబితాలో చేరింది. అంటే, భారత్‌లో అత్యధిక టెస్టు సిరీస్‌లు గెలిచిన జట్టుగా వెస్టిండీస్, ఇంగ్లండ్‌లు రికార్డు సృష్టించాయి. ఈ జట్లు మొత్తం 5 సార్లు భారత్‌లో సిరీస్‌లను సొంతం చేసుకున్నాయి. భారత్‌లో టెస్టు సిరీస్ గెలవని దేశాలు: శ్రీలంక బంగ్లాదేశ్ ఐర్లాండ్ ఆఫ్ఘనిస్తాన్ జింబాబ్వే.

# అన్ క్యాప్డ్ ప్లేయర్‌గా ధోని.. శాలరీ ఎంతో తెలుసా?

ఐపీఎల్ మెగా వేలానికి ముందు మొత్తం ఆరుగురు ఆటగాళ్లను జట్టులో ఉంచుకోవచ్చు. ఈ ఆరుగురు ఆటగాళ్లలో ఒకరు తప్పనిసరిగా అన్‌క్యాప్డ్ ప్లేయర్ అయి ఉండాలి. ఇప్పుడు ధోనీని అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ల జాబితాలో చేర్చినట్లయితే, జట్టు మళ్లీ ఐదుగురు స్టార్ ప్లేయర్‌లను జట్టులో ఉంచుకోవచ్చు. 2025: మహేంద్ర సింగ్ ధోని ఐపీఎల్ 2025లో ఆడనున్న సంగతి తెలిసిందే. ఈ బిలియన్ డాలర్ల ప్రశ్నకు ఎట్టకేలకు సమాధానం దొరికింది. అది కూడా చెన్నై సూపర్ కింగ్స్‌కు ధోనీని రిటైన్ చేస్తారనే తీపి వార్త అందించింది. అంటే, తదుపరి ఐపీఎల్‌లో ఎంఎస్ ధోని కనిపించడం ఖాయం. మహేంద్ర సింగ్ ధోనీ రాబోయే ఐపీఎల్‌లో ఆడనున్నాడని చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ ధృవీకరించారు. ధోనీ ఆడేందుకు సిద్ధమైనప్పుడు ఇంతకంటే ఏం కావాలంటూ కాశీ విశ్వనాథన్ అన్నారు. దీంతో సీఎస్‌కే జట్టులో ధోనీ స్థానం ఖాయమైంది. దీంతో పాటు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌ల జాబితాలో అతడిని కొనసాగించనున్నట్లు సమాచారం. అంటే కేవలం రూ.4 కోట్లకే ధోనిని జట్టులో ఉంచుకుంటారన్నమాట. మెగా



వేలం నిబంధనల ప్రకారం, 5 సంవత్సరాల పాటు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న ఆటగాళ్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ల జాబితాలో చేర్చవచ్చు. దీని ప్రకారం, ధోనీ రిటైర్మెంట్‌తో 5 సంవత్సరాలు గడిచాయి. తద్వారా మహేంద్ర సింగ్ ధోనిని అన్‌క్యాప్డ్ జాబితాలో సీఎస్‌కే కొనసాగించనున్నట్లు సమాచారం. ఇక్కడ అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ల జాబితాలో అట్టిపెట్టుకునే ఆటగాళ్లకు కేవలం రూ.4 కోట్లు మాత్రమే చెల్లిస్తారు. ఇప్పుడు ధోనీని రిటైన్ చేసుకోవడానికి అంగీకరించడంతో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ కేవలం రూ.4 కోట్లకే స్టార్ ప్లేయర్‌ను జట్టులో ఉంచుకోగలుగుతుందన్నమాట.

# స్పోర్ట్స్

## టీమిండియా ఓటమితో విలన్లుగా మారిన ఆ ఇద్దరు.. కట్‌చేస్తే.. వాళ్లు ఎప్పటికీ హీరోలేనన్న రోహిత్



స్పిన్‌కు అనుకూలమైన పిచ్‌పై పేలవమైన ప్రదర్శన కారణంగా జట్టు 12 ఏళ్ల తర్వాత తొలిసారిగా స్వదేశంలో టెస్టు సిరీస్‌ను కోల్పోయింది. ఈ క్రమంలో రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాల స్పిన్ ద్వయాన్ని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ శనివారం సమర్థించాడు. పూణెలోని స్టేడియంలోని స్పిన్‌కు అనుకూలమైన పిచ్‌లో భారత్ పూర్తిగా విఫలమైంది. టీమిండియా టాప్ స్పిన్నర్ల వైఫల్యం కారణంగా న్యూజిలాండ్ విజయం సాధించింది. రోహిత్ శర్మ కీలక ప్రకటన.. రెండో టెస్టులో భారత్ 113 పరుగుల తేడాతో ఓటమి పాలైన తర్వాత, విలేకరుల సమావేశంలో భారత స్పిన్నర్ల ప్రదర్శన గురించి కెప్టెన్ రోహిత్ శర్మను విలేకర్లు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'వారి గురించి అందరికి తెలుసు. ఈ ఇద్దరు ఆటగాళ్లపై భారీ అంచనాలు ఉన్నాయి. ఏ మ్యాచ్ ఆడినా వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి పెంచి టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించాలని భావిస్తున్నారు. అది సరైంది కాదని నా అభిప్రాయం' అంటూ సమర్థించాడు. ఒక్కసారిగా విలన్‌లుగా మారిన ఇద్దరు.. 2012–13లో ఇంగ్లండ్ చేతిలో ఓడిన తర్వాత స్వదేశంలో భారత్ వరుసగా 18 సిరీస్ విజయాలు శనివారంతో ముగిశాయి. 2011 నవంబర్‌లో అరంగేట్రం చేసిన అశ్విన్, డిసెంబర్ 2012లో తన తొలి టెస్టు ఆడిన జడేజా ప్రమాదకరమైన స్పిన్ జోడీగా ఈ కలల ప్రయాణాన్ని ప్రారంభించారు. సొంతగడ్డపై కలిసి ఆడుతున్న అశ్విన్ 55 టెస్టుల్లో 326 వికెట్లు తీయగా, జడేజా 47 మ్యాచ్‌ల్లో 225 వికెట్లు తీశాడు. కెప్టెన్ రోహిత్ సపోర్ట్.. టెస్టు గెలవడం సమిష్టి బాధ్యత అంటూ రోహిత్ సమర్థించాడు. 'ఇద్దరు ఆటగాళ్లే కాకుండా టెస్టు గెలవాల్సిన బాధ్యత మాఅందరిపైనా ఉంది. ఇద్దరూ ఇక్కడ చాలా క్రికెట్ ఆడారు. మా విజయానికి చాలా దోహదపడ్డారు. సొంతగడ్డపై 18 సిరీస్‌లు గెలవడంలో వీరిద్దరూ ప్రధాన పాత్ర పోషించారు' అంటూ చెప్పుకొచ్చాడు. 'కొన్ని మ్యాచ్‌ల్లో ఫలితాలు వేరేలా ఉంటాయ్' ముఖ్యంగా ఈ ఇద్దరు ఆటగాళ్ల విషయంలో నేను పెద్దగా పట్టించుకోను. ఏమి జరిగిందో వారికి బాగా తెలుసు. కొన్నిసార్లు కొన్ని మ్యాచ్‌లు వారికి కూడా చెడుగా మారవచ్చు. 500, 300 కంటే ఎక్కువ వికెట్లు తీసిన ఆటగాళ్ల గురించి మాట్లాడుతున్నారు. ఎలా వికెట్లు తీయాలో, ప్రతిసారీ టెస్ట్ మ్యాచ్‌లను ఎలా గెలిపించాలో వాళ్లకు బాగా తెలుసు. కానీ, కొన్ని సందర్భాల్లో మన చేతుల్లో ఏం ఉండదు' అంటూ రోహిత్ చెప్పుకొచ్చాడు. 'వాళ్ల బౌలింగ్ పట్ల గర్వంగా ఉంది' వాషింగ్టన్ సుందర్ బౌలింగ్ పట్ల గర్వంగా ఉందని రోహిత్ అన్నాడు. మూడేళ్లలో సుందర్ తొలి టెస్టులోనే 11 వికెట్లు పడగొట్టాడు. భారత్ తమ బౌలింగ్‌ను కచ్చితంగా విశ్లేషిస్తుంది. రోహిత్ మాట్లాడుతూ, 'వాషి అద్భుతంగా ఆడాడు. నేను అతని ఆటను చూసి గర్వపడుతున్నాను. అతను కూడా గర్వపడుతున్నాడు. అతని పనితీరుతో మేం సంతోషిస్తున్నాం. అతను చాలా బాగా బౌలింగ్ చేశాడు' అంటూ రోహిత్ తెలిపాడు.

## ఇదంతా ఫ్రస్టేషనేనా.. ఔటైయ్యాననే కోపంతో కోహ్లీ ఏం చేశాడో తెలుసా?



పుణె వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న 2వ టెస్టు మ్యాచ్‌లో టీమిండియా తడబడింది. ఈ ఓటమి మధ్య విరాట్ కోహ్లీకి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అది కూడా బయటకు వచ్చాక కోపంతో డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లిన వీడియో ఒకటి కనిపించింది. ఎంసీఏ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తదనుగుణంగా తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 259 పరుగులు చేయగా, టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 255 పరుగులు చేసి టీమిండియాకు 359 పరుగుల టార్గెట్ అందించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన భారత జట్టుకు యశస్వి జైస్వాల్ (77) శుభారంభం అందించాడు. మరోవైపు రోహిత్ శర్మ (8), శుభ్‌మన్ గిల్ (23) తొందరగానే ఔట్ కావడంతో విరాట్ కోహ్లీ 4వ ర్యాంక్‌లోకి వచ్చాడు. కానీ, సాంట్నర్ వేసిన 30వ ఓవర్ చివరి బంతికి విరాట్ కోహ్లీ ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా విరాట్ కోహ్లీ  తీసుకున్నాడు. అయితే, ఫీల్డ్ అంపైర్‌ను ఔట్ చేయడంతో, థర్డ్ అంపైర్ దానిని కూడా ఔట్ చేశాడు. దీంతో కోపోద్రిక్తుడైన విరాట్ కోహ్లీ పెవిలియన్ బాట పట్టాడు. పెవిలియన్‌కు తిరిగి వస్తుండగా కూల్ కోల్పోయిన విరాట్ కోహ్లీ.. తన బ్యాట్‌తో ఐస్ కంటైనర్‌ను కొట్టాడు. ఇప్పుడు విరాట్ కోహ్లీకి సంబంధించిన ఈ దారుణమైన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## సందీప్ కిషన్‌తో త్రినాధరావు సినిమా

విభిన్నమైన కథనాలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ఇటీవల 'ఊరుపేరు భైరవకోన' చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. సందీప్ తన 30వ సినిమాను ప్రకటించారు. 'ఎస్‌కె30' వర్కింగ్ టైటిల్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ధమాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న దర్శకుడు త్రినాథరావు నక్కిన ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ, మాటలు అందిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిస్తారని టాక్ వినిపిస్తుంది. మరోవైపు సందీప్ కోలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తున్నారు. అయితే 'సామజవరగమన' సినిమా విడుదలవడం, అందులో శ్రీవిష్ణు, నరేష్ ఇద్దరూ కూడా తండ్రీ కొడుకులుగా చెయ్యడం ఆ సినిమా విజయవంతం అవ్వటం తెలిసిన విషయమే. అందుకని శ్రీవిష్ణు మళ్ళీ తండ్రీకొడుకుల కథ, ఇది కూడా వినోదాత్మకంగా ఉండటంతో వెంటనే అలాంటిదే ఎందుకు చెయ్యడం అని అతను ప్రసన్నకుమార్ కథని చెయ్యలేదు అని తెలిసింది. ప్రసన్నకుమార్ మరో శ్రీవిష్ణు చెయ్యను అనగానే, అతని స్థానంలో ఇంకొక నటుడు కోసం చూస్తూ ఈకథని తనకి సన్నితులైన వారికి చెప్పారు. కథని చిరంజీవి కుమార్తె సుష్మిత కి వినిపించారు, ఆమె వెంటనే కథ బాగుంది అని తన తండ్రి చిరంజీవితో ఈ సినిమా చెయ్యాలని భావించి ంది. ప్రసన్న కుమార్‌ని పిలిపించి చిరంజీవికి కథ చెప్పిం చింది అని, చిరంజీవికి బాగా నచ్చిందని ఒక వార్త అప్పట్లో హల్ చల్ చేసింది. అప్పుడే ఈ సినిమాకి కళ్యాణ్ కృష్ణ దర్శకుడు అను కున్నారన్న వార్త కూడా వైరల్ అయింది. ఆ కథకి సిద్ధు జొన్నలగడ్డ చిరంజీవి కుమారుడు గా ఇందులో నటించనున్నాడు అన్న వార్త కూడా అప్పట్లో వైరల్ అయిన సంగతి అందరికి తెలిసిన విషయమే. ఏమైందేమో ఏమో సిద్ధు తనకి వేరే సినిమాలతో చాలా బిజీగా ఉండటంతో ఈ చిరంజీవి సినిమా చెయ్యడానికి అవలేదు. చిరంజీవి కూడా ముందుగా ఫాంటసీ సినిమా అయిన 'విశ్వంభర' చేద్దాం అని దర్శకుడు మల్లిడి వసిష్ఠతో చేస్తున్నారు. సిద్ధు ప్లేస్ లో వేరే నటుల పేర్లు వినిపించినా, ఎందుకో చిరంజీవి ఈ ప్రాజెక్ట్ మీద అంతగా దృష్టి పెట్టలేదు. ఆలా చిరంజీవి తన కుమార్తెతో ప్రకటించిన ఈ సినిమా పక్కకి వెళ్ళిపోయింది. ఇప్పుడు మళ్ళీ అదే కథ తిరిగి తిరిగి సందీప్ కిషన్ దగ్గరికి వచ్చినట్టుగా తెలుస్తోంది. తాజా గా సందీప్ కిషన్, నక్కిన త్రినాథ రావు దర్శ కత్వంలో ఎస్కె 30 అంటూ ఒక సినిమాని అధికారికంగా ప్రకటించారు. బెజవాడ ప్రసన్న కుమార్ కథ ఇవ్వగా, రాజేష్ దండా నిర్మాత.



## మళయాల సినిమాలో అనుష్క

కథానాయిక అనుష్క శెట్టి, జయసూర్య జంటగా నటిస్తున్న మలయాళ చిత్రం 'కథనార్- ది వైల్డ్ సోర్సెరర్' రోజిన్ థామస్ దర్శకత్వం వహిస్తున్నారు. మలయాళంలో స్వీటీ మొదటి చిత్రం. ఆమె షూటింగ్‌లో పాల్గొన్న ఫొటోలను దర్శకుడు ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. 'అనుష్క శెట్టి కథనార్‌లో భాగం అయ్యారు. ఆమెతో కలిసి వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని నోట్ పెట్టారు. అనుష్క న్యూలుక్ చూసిన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. 'లేడీ సూపర్‌స్టార్ అనుష్కను థియేటర్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. స్వీటీకి అభిమానులందరి నుంచి శుభాకాంక్షలు' అని కామెంట్స్ పెడుతున్నారు. 'కథనార్' 14 భాషల్లో విడుదలకానుంది. కేరళలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుంది. తెలుగులో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్నారని సమాచారం. బలమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోందని.. ఇందులో సవాల్‌తో కూడిన పాత్రలో కనిపించనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలో ఈ సినిమా వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు.



## సావిత్రి స్ఫూర్తితో సత్యభామ పాత్ర.. క హీరోయిన్ నయన్ సారిక

టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ క. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియాతో చిట్ చాట్ చేసింది నయన్ సారిక. క విశేషాల గురించి నయన్ సారిక మాట్లాడుతూ.. సినిమాకు యూనివర్సల్ థీమ్ ఉంది. అందుకే కిరణ్ అబ్బవరం పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ కథ ప్రతి ఒక్కరికీ దగ్గరగా ఉంటుంది. ఈ చిత్రంలో సాంస్కృతిక సరిహద్దులను అధిగమించే అంశాలున్నాయి. క ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించాలని మేమంతా ఆకాంక్షిస్తున్నాం. ఈ చిత్రంలో నేను సత్యభామ పాత్రలో నటిస్తున్నా. సావిత్రి లుక్‌ను స్ఫూర్తిగా సాగుతుంది. అందుకే నేను సావిత్రిని పోలి ఉన్నానని హీరో అన్నాడంటూ చెప్పుకొచ్చింది. ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం పోస్టు మాస్టర్ వాసుదేవ్‌గా కనిపించబోతున్నాడు. ఈ ఊరేంటి చాలా విచిత్రంగా ఉంది. మధ్యాహ్నం మూడు గంటలకే చీకటి పడిపోతుందని వాసుదేవ్ ఓ గ్రామస్థుడిని అడిగితే.. మా ఊరు చుట్టూ ఎత్తైన కొండలుంటాయి. కొండల మధ్యలో మా ఊరుంటుంది. మధ్యాహ్నం మూడయ్యే సరికి సూర్యుడు కొండల వెనక్కి వెళ్లిపోయి.. ఆ నీడ మా ఊరి మీద పడి 3 గంటలకే చీకటి పడిపోతుందబ్బాయి.. చీకటి వలయం.. గందరగోళం.. ఏప్రిల్ 22 1977 ఆ రోజు నీకొచ్చిన ఉత్తరాన్ని తెరిచి చదివావు. అందులో ఏముంది.. అంటూ సాగుతున్న ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## విజయం తథ్యం..

సత్య మేరుగు, దీపిక జంటగా రూపొందుతున్న చిత్రం 'జయం'. జి.కిరణ్‌కుమార్ దర్శకుడు. కంటూరు రవికుమార్ చౌదరి నిర్మాత. ఆదివారం పోస్టర్ లాంచ్ చేశారు. టి. ప్రసన్నకుమార్, పీపుల్ మీడియా శ్రీధర్, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ అతిథులుగా పాల్గొన్నారు. కథ విన్నప్పుడు అప్పటి 'జయం' మాదిరిగానే ఈ 'జయం' కూడా విజయం సాధిస్తుంది అనిపించిందని, అనుకున్న దానికంటే అద్భుతంగా సినిమా వస్తున్నదని నిర్మాత తెలిపారు. లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుందని దర్శకుడు నమ్మకం వ్యక్తం చేశాడు.



## ఆనంద్ సినిమా పవన్ కోసం రాసిందట

ఫలానా హీరోను దృష్టిలో పెట్టుకుని దర్శక, రచయితలు కథను రెడీ చేసుకోగా పలు కారణాల వల్ల అందులో వేరే హీరో నటించడం చిత్ర పరిశ్రమలో అప్పుడప్పుడూ జరుగుతుంటుంది. ఇలా వచ్చిన కొన్ని సినిమాలు ఊహించని విజయం అందుకున్నాయి, మరికొన్ని పరాజయం పొందాయి. ఈ జాబితాలో నిలిచిన ఓ హిట్ చిత్రం గురించి ఆసక్తికర విషయం తెలుసుకుందాం. ఆ మూవీ మరేదో కాదు 'ఆనంద్: వసూళ్లపరంగాను విజయం సొంతం చేసుకోవాలనే కసితో తదుపరి ప్రయత్నంగా 'ఆనంద్' స్టోరీని రాసుకున్నారు. పవన్ కల్యాణ్ ను దృష్టిలో పెట్టుకునే ఈ కథను సిద్ధం చేశానని, కానీ ఆయన్ను సంప్రదించలేదని శేఖర్ ఓ సందర్భంలో తెలిపారు. ఎందుకు మీట్ అవలేదనే విషయాన్ని ప్రస్తావించలేదు. అలా పవన్‌ను ఊహించుకుని రాసుకున్న ఆ స్టోరీలో.. అప్పటికి మూడు సినిమాల అనుభవం ఉన్న రాజా 'ఆనంద్'గా నటించి మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. హీరోయిన్‌గా ముందుగా అసిన్, సదాను అనుకున్నా చివరకు ఆ అవకాశం కమలినీ ముఖర్జీకి దక్కింది. పవన్‌పై ఉన్న అభిమానంతో ఆయనతో సినిమా చేసేందుకు శేఖర్ ఆసక్తి చూపిస్తున్నారని, 'లీడర్ 2'ను పవన్ హీరోగా తెరకెక్కించే ఆలోచనలో ఉన్నారంటూ గతంలో జోరుగా ప్రచారం సాగింది.





## డిమాండ్‌లో ఉన్న నటి మృణాల్ ఠాకూర్

ప్రస్తుతం మృణాళ్‌ఠాకూర్ టైమ్ నడుస్తున్నది. సీతారామం, హాయ్ నాన్న విజయాలతో మంచి దూకుడు మీద ఉన్నది ఈ అందాలభామ. ఈ మహారాష్ట్ర అందానికి మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. త్వరలో ప్రభాస్‌కి జోడీగా కనిపించనున్నదట మృణాళ్‌ఠాకూర్. వివరాల్లోకెళ్తే.. ప్రభాస్ కథానాయకుడిగా దర్శకుడు హను రాఘవపూడి త్వరలో ఓ పీరియాడికల్ డ్రామా తెరకెక్కించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా ఇప్పటికే మొదలైంది. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్‌ని ఎంపిక చేశారన్న వార్త సాంఘిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతున్నది. అయితే, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. అదే నిజమైతే మృణాళ్ రొ÷-టటె విరిగి నేతిలో పడ్డట్టే. ప్రస్తుతం మృణాళ్ 'ఫ్యామిలీస్టార్'లో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com